సంపుటం 12 సంచిక 183

రిజిష్టర్ నం [illegible] స్థాపితం 1925

గోలకొండపత్రిక

11-7-1959 హైదరాబాద్ శనివారం

సంపాదకుడు: ఎస్.నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు
7 నయాపైసలు

కాళిదాసజయంతికి కొత్తతపాలాబిళ్ళలు

కొత్తఢిల్లీ, జూలై 10: కాళిదాసజయంతి సందర్భంగా తంతి తపాలాశాఖ రెండు ప్రత్యేక తపాలాబిళ్ళ ముద్రించాలని నేడు తంతి తపాలా శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ వి. శంకర్ అధ్యక్షతన జరిగిన సంస్కృత పండిత సలహా సంఘ సమావేశం నిర్ణయించింది. దేశంలో వాడశాని కై "మేఘదూత" నుండి ఒకదృశ్యం, విదేశాల్లోవాడ కాని కై "శకుంతల" నుండి ఒకదృశ్యం యీ తపాలాబిళ్ళలపై ముద్రింపబడాలని తేల్చారు. కాళిదాసును ఊహించి ఒకచిత్రం ప్రచురించాలన్న సూచన తోసివేయబడింది.

ఇథోపియా పర్యటనకై కృష్చేవ్ అంగీకారం

మాస్కో, జూలై 10

ఇథోపియాకు అధ్యక్షుడు హైలీసెలాసీతో సహా అధికార పర్యటనకు రావలసిందిగా ఇథోపియా చక్రవర్తి హైలీ సెలాసీ అందజేసిన ఆహ్వానాన్ని రష్యాప్రధాని నికిటాక్రుష్చేవ్ అంగీకరించినట్లు నేడు వెల్లడింపబడింది. ప్రస్తుతం రష్యాపర్యటనలో ఉన్న హైలీ సెలాసీ రష్యా ప్రభుత్వాధినేతలకు నేడు క్రెమ్లిన్‌లో ఇచ్చిన విందు సందర్భంగా తన ఆహ్వానాన్ని అందజేశాడు.

కేరళ వ్యవహారంపై రాష్ట్రపతితో ఇరుపక్షాలవారి చర్చలు

'కేంద్రజోక్యం ఆవశ్యకమని నచ్చజెప్పాం; జోక్యంఉంటుంది'

శ్రీ శంకర్ అభిప్రాయం

న్యూఢిల్లీ, జూలై 10

"కేరళ రాష్ట్రవ్యవహారంలో కేంద్రజోక్యం ఆవశ్యకమని మేము రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌కు నచ్చజెప్పగలిగామనే భావిస్తున్నాం రాష్ట్రంలో తక్షణం ఎన్నికలుజరిపించడానికి అధ్యక్షుని చర్యనుగురించి ప్రార్థించాం" అని కె.పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్ యీవేళ రాష్ట్రపతిని కలిసివచ్చిన తర్వాత విలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

శ్రీ శంకర్ రాష్ట్రపతికి కేరళ ఉద్యమపు చరిత్రనంతా వివులపరిచారట. యిటీ మీ చర్చల మూలంగా కేంద్రజోక్యం త్వరలో సంభవిస్తుందనుకుంటున్నామా అన్నప్రశ్నకు శ్రీ శంకర్ తామలాగే భావిస్తున్నామన్నారు.

మెమోరాండం ప్రతి రేపు కేరళ గవర్నరుకు సమర్పించబడుతుంది. శ్రీ శంకర్, శ్రీ అప్టిన్‌లు ఈ రాత్రి త్రివేండ్రానికి బయలుదేరారు. రేపే త్రివేండ్రంనుండి న్యూఢిల్లీనుండి ఒకే పారిగా మెమోరాండం ప్రతికలకు విడుదల చేయబడుతుంది.

ఎన్నికలు జరిగితే

మరికొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ శంకర్ కేరళలో ఎన్నికలు జరిగితే యీమారు ప్రతిపక్షాలన్నింటితో కలిసి కాంగ్రెసు ముక్కోణపు పోటీలను నివారిస్తుందన్నారు. ఇందుకు పైకమాండు అంగీకరించిందట. ఎన్నికలలో స్వయంబలాన్ని ఆధారపడుచుకొని కాంగ్రెసు అధికారానికి రాగలిగితే రావచ్చుగాని యిప్పుడా ఆలోచనలేదని ప్రతిపక్షాలన్నింటితో కలిసే కాంగ్రెసు ఎన్నికల్లో పోరాడుతుందని శ్రీ శంకర్ తెలిపారు. ఎన్నికల తర్వాతకూడా ప్రతిపక్షాల మధ్య సమైక్యత పరిరక్షింపబడుతుందని అనువయిన సమయం ఏర్పడినప్పుడు సాధారణ కార్యక్రమాన్ని తాము ఏర్పరచుకుంటామనీ మరొక ప్రశ్నకు శ్రీ శంకర్ అన్నారు.

ముస్లింలీగ్ సమస్య

కేరళలో కాంగ్రెసువారు ముస్లింలీగ్‌తో కలిస్తే దేశం మొత్తంమీద దాని ప్రభావం ఎలా ఉంటుందన్న ప్రశ్నలకు జవాబిస్తూ ఆయన కేరళలో ముస్లింలీగ్ కాంగ్రెసు కార్యక్రమాల్ని ఆమోదించిందనీ ముస్లింలు ఎక్కువగా ఉన్నారు కనుక లీగ్ తన సభ్యత్వాన్ని వారి ప్రయోజనాలకు పరిమితం చేసిందేగాని ఇతర విషయాలలో అది ప్రజాస్వామ్య పక్షమే ననీ అన్నారు.

కమ్యూనిస్టుపరిపాలనే కేరళలో ప్రతిపక్షాలను సమైక్యపరిచిందనీ యీమారు ఎన్నికల్లో కమ్యూనిస్టులు అధికారంలోకివచ్చేఅవకాశంలేదనీఆయన తెలిపారు. ఉద్యమంపడలిపోతున్నదన్న ముఖ్యమంత్రి ప్రకటనానాయన ఖండిస్తూ కేరళలో జైళ్లుఖాళీలేక అరెస్టయినవారిని సాయింత్రంవరకూ పోలీస్ స్టేషన్లలో ఉంచి విడిచిపెట్టాల్సి వస్తున్నదని ప్రస్తావించారు.

కమ్యూనిస్టుగుండాయిజం

కమ్యూనిస్టులీమధ్య గుండాసేనను తయారుచేశారనీ అయినా కాంగ్రెసువారిని సత్యాగ్రహమార్గంలోనే ఎదుర్కొంటుందనీ శ్రీ శంకర్ అన్నారు.

కేంద్రజోక్యంజరగకపోతే ఉద్యమం నశిస్తుందనుకోడం పొరబాటనీ ఉద్యమం లక్ష్యం సాధించబడేవరకూ సాగుతుందనీ శ్రీ శంకర్ ప్రకటించారు.

ఎన్నికలముందు అధ్యక్షపాలనమే ఉండాలనికూడా ఆయనకోరారు.

కేంద్ర జోక్యంవల్ల అరాచక స్థితి

హైదరాబాద్ బహిరంగసభలో జయసూర్య, చెన్నారెడ్డి, మొహియుద్దీన్‌ల హెచ్చరిక

హైదరాబాదు, జూలై 10

దేశంలో ఉన్న ఒకే ఒక కాంగ్రెసేతర మంత్రివర్గాన్ని ఎలాగైనా పడగొట్టాలన్న దృష్టితో కేరళలో ఎన్నికలు జరిపించాలన్న ఆందోళన లేవదీయబడిందనీ కేరళలో అధ్యక్షపాలన ప్రవేశపెడితే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం దృష్ట్యా తీవ్రపరిణామాలు సంభవిస్తాయనీ కేంద్రాన్ని హెచ్చరిస్తూ నేడిక్కడ కమ్యూనిస్టు ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో పలువురు ఉపన్యసించారు.

కేరళలో ఆందోళనను విరమింపజేయవలసిందిగా కాంగ్రెసు పార్లమెంటరీబోర్డును యీ సమావేశం అర్థించింది.

ప్రజాపరిగ్రహణలో జరిగిన యీ సభలో డా॥ ఎన్.ఎం. జయసూర్య (మాజీ ఎం. పి), శాసనసభ సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ నాయకుడు డా॥ ఎం. చెన్నారెడ్డి, శాసనపరిషత్తులో కమ్యూనిస్టునాయకుడు మగ్దుంమొహియుద్దీన్‌లు ప్రసంగించారు.

కేరళలో కమ్యూనిస్టుప్రభుత్వం కమ్యూనిస్టుకార్యక్రమాల్ని అమలు జరుపుతున్నందున శాంతిభద్రతలు చేయదలిచి విఫలమయిన పనులు చేసి చూపెడుతున్న కారణంగా దాన్ని పతనం చేయాలనితలపెడుతున్నారనీ ఇదే జరిగితే దేశంలో కల్లోలం అరాచకం ప్రబలగలదనీ డా॥ ఎన్- ఎం- జయసూర్య హెచ్చరించారు. కమ్యూనిస్టు పరిపాలన సాగనిస్తే ఇక అక్కడ కమ్యూనిస్టులు ప్రభుత్వంలో శిష్టవేసుకుపోతారన్న భయం కాంగ్రెసుకు పట్టుకున్నదనీ ఆయన అన్నారు. కేరళలో ప్రజాఉద్యమం తెలంగాణలో జరిగిన ప్రత్యేకతెలంగాణ ఉద్యమం వంటిదని ఆయన పోల్చారు- కేంద్రం రాజ్యాంగవిరుద్ధంగా ప్రవర్తించిఅధ్యక్షపాలన ఏర్పరిస్తే ప్రమాదం వాటిల్లుతుందని శ్రీ జయసూర్యఅన్నారు.

డా॥ ఎం- చెన్నారెడ్డి తన ప్రసంగంలో కేరళ ప్రతిపక్షాల ప్రత్యక్ష చర్యాఉద్యమం దేశంలో ఇపుడిప్పుడే ప్రతిష్ఠితమౌతున్న ప్రజాస్వామ్యానికి దెబ్బగా పరిణమిస్తుందనీ ప్రజాభిప్రాయాన్ని రాజ్యాంగ బద్ధమైన పద్ధతికి తిప్పాల్సిన ప్రతిపక్షాలు కేరళలోవలె ప్రతిచోటా ప్రవర్తిస్తే దేశంలో కల్లోలం, అరాచకస్థితి ఏర్పడగలవనీ అన్నారు. రాజ్యాంగ పద్ధతిలేని రోజుల్లో సత్యాగ్రహాలు, ప్రదర్శనలూ విదేశీ పాలనపై ప్రయోగించాము గాని యీనాడు ఆ పద్ధతుల్ని అనుసరించడం తగనిపని అని డా॥ చెన్నారెడ్డి భావించారు-

స్వార్థశక్తులు, అభివృద్ధి నిరోధకులు ఎల్లప్పుడూ కమ్యూనిస్టు పార్టీని రాజ్యాంగబద్ధంగా కూడా పనిచేయనివ్వకపోవడం నిజంగా ప్రపంచంలో కమ్యూనిస్టుపార్టీ దురదృష్టమే అని మగ్దుం మొహియుద్దీన్ అన్నారు- స్పెయిన్‌లో కమ్యూనిస్టులు ఎన్నికై అధికారానికివస్తే ఫ్రాంకో పడగొట్టాడు- కమ్యూనిస్టులు బలపడేకొద్దీ నిషేధాలకు గురి అవుతున్నారు- కేరళలో కూడా స్పెయిన్‌లో లాగానే జరుగుతున్నది ఈ బలవంతాలకు కేరళ ప్రభుత్వం లొంగదుఅని ఆయన అన్నారు-

కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ నీ పాల్- రాజేశ్వరరావు కూడా ప్రసంగించారు- హైదరాబాద్ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ కె-ఎల్- మహేంద్ర అధ్యక్షత వహించారు-

రాజీనామాగాని, జనరల్ ఎన్నికలుగానిజరిగే వీలులేదు

శ్రీనంబూద్రిపాద్ భావన

న్యూఢిల్లీ, జు 10

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ యీవేళ రాష్ట్రపతితో గంటసేపు చర్చలు జరిపారు. పరిస్థితి ఎలా ఉంది అని తరువాత విలేఖరులు ప్రశ్నించగా "నిన్న బాగుంది. నేడు మరింత బాగుంది" అన్నారు. మరొక విలేఖరి శ్రీ శంకర్ వెల్లడించిన అభిప్రాయాలపై వ్యాఖ్యానం కోరగా తాను యీ చర్చలను గూర్చి శ్రీ శంకర్ వలె రాష్ట్రపతిని కూడా వివాదంలోకి లాగదలచలేదన్నారు.

కేరళ వి- సి- సి- అధ్యక్షుడు రాష్ట్రపతికి అందజేసిన మెమోరాండంప్రతి తనకు అందలేదని శ్రీ నంబూద్రిపాద్ ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

నేడు రాష్ట్రపతిని కలిసే ముందు శ్రీ నంబూద్రిపాద్ హోంమంత్రి పండిత పంత్, రక్షణ మంత్రి శ్రీ కృష్ణమేనన్, ఆర్థిక మంత్రి మురార్జీ దేశాయి, పరిశ్రమల మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి, ఇరిగేషన్ మంత్రి హాఫిజ్ మహ్మద్ ఇబ్రాహీంను కలిశారు. పంత్, ఇబ్రాహీంలు కూడా కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సభ్యులే.

కమ్యూనిస్టు మంత్రివర్గం రాజీనామా విషయమై కమ్యూనిస్టు పార్టీలో విభేదాలున్నాయట నిజమేనా అని ఒక విలేఖరి ప్రశ్నించగా శ్రీ నంబూద్రిపాద్ "ఆ పరంతి ఢిల్లీ చేరడానికి రెండు వెలలు పట్టిందన్న మాట- కేరళ పత్రికలే ఇప్పుడా ప్రచారాన్ని నిలిపి వేశాయి" అని నవ్వులమధ్య అన్నారు.

కేరళలో మంత్రివర్గం రాజీనామాగాని కొత్త ఎన్నికలు జరుగడంగాని- ఆప్రమేయమే లేదు అని శ్రీ నంబూద్రిపాద్ ప్రకటించారు.

శ్రీ నంబూద్రిపాద్ రేపు నిమ్లా వెళ్ళి ప్రధాని నెహ్రూను కలుస్తారు- అక్కడే కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీకూడా ఉన్నందున ప్రత్యేకంగా కాంగ్రెసు అధ్యక్షురాల్ని కలిసే విషయం తానేమీ చెప్పజాలననీ అయినా అప్పటి పరిస్థితినిబట్టి ఉంటుందనీ కేరళ ముఖ్యమంత్రి అన్నారు.

ఈవేళ కేంద్ర న్యాయమంత్రి శ్రీ అశోక్ సేన్ రాష్ట్రపతిని కలిశారు- కేరళ కాంగ్రెసు మెమోరాండం, రాజ్యాంగ సమస్యలు చర్చించబడినట్లు అనుకుంటున్నారు.

అసలు ఎలా వీలు?

కేంద్రంలో కాంగ్రెసుపార్టీ కేరళలో కమ్యూనిస్టుపార్టీ అధికారంలో ఉంటున్న పరిస్థితిలో కేంద్రసలహాపై రాష్ట్రపతి రాజ్యాంగంలో ని356నిబంధన ద్వారా చర్యతీసుకోనే అవకాశం లేదని శ్రీ నంబూద్రిపాద్ తన చర్చలలో ఇక్కడఅభిప్రాయాలుచెల్లడించినట్లు తెలుస్తున్నది.

ఈ సాయంత్రం కేరళ ముఖ్యమంత్రి ఒక లాయర్లసమావేశంలోకూడా ప్రసంగిస్తూ దిగువనుండి ప్రత్యక్షచర్యల ద్వారా ఎగువనుండి కేంద్రజోక్యం ద్వారా తన మంత్రివర్గాన్ని వైదొలిగేట్లు చేయడానికి జరుగుతున్న బలప్రయోగంమూలంగా భారతరాజ్యాంగపు ఫెడరల్ శీలానికే హాని వాటిల్లగలదన్నారు. ఇలాంటి వెదిరింపుల మధ్య ఒకపార్టీ మరోపార్టీ అధికారములో ఉన్న రాష్ట్రంలో మధ్యలో ఎన్నికలు పెట్టించదలిస్తే ప్రజాస్వామ్యము, ఫెడరలిజం, రాష్ట్ర స్వయంనిర్ణయాధికారం ఎలాపరిపోషింపబడినట్లు కాగలదని ఆయన ప్రశ్నించారు.

కమ్యూనిస్టు అపద్ధర్మ ప్రభుత్వం

విలేఖరుల గోష్ఠిలో శ్రీ నంబూద్రిపాద్ తాను ప్రతిపక్షాలతో చర్చలకు సిద్ధమేనని ఆచర్చలలో వెహూర్గాని ప్రతిపక్షాలుగాని జనరల్ ఎన్నికలవిషయంకూడాచర్చనీయాంశంగా చేస్తే తాను నిరోధించజాలనని పేర్కొన్నారు. దీనిపై రాజకీయజ్ఞులు వ్యాఖ్యానిస్తూ బహుశా కమ్యూనిస్టుపార్టీ కేరళలో తేర్ చేకర్ ప్రభుత్వంగా ఉండి ఎన్నికలు జరిపించడానికి అంగీకరించవచ్చునేమో అనుకుంటున్నారు. కాని శ్రీ శంకర్ ఈ ప్రతిపాదనను నేడు ఖండించివేశారు.

కేంద్రప్రభుత్వ న్యాయవేత్తలు పరిస్థితిపైవ్యాఖ్యానిస్తూ రాష్ట్రపతికేంద్రమంత్రివర్గ సలహాపైనే వ్యవహరిస్తారనీ మునుపు కూడా ప్రతిపక్షం ప్రభుత్వములో ఉన్నప్పటికీ కేంద్ర సలహాతోనే అధ్యక్షపాలన ఏర్పాటయినదనీ ప్రస్తావించారు-

కేరళలో రెండుచోట్ల లాఠీఛార్జీలు: కమ్యూనిస్టు దౌర్జన్యకాండలు

త్రివేండం, జూలై 10

కేరళ ఉద్యమ సందర్భంగా యీవేళ చెంగన్‌చేరి అనుచోట, అలెప్పీలోను లాఠీఛార్జీలు జరిగినట్లు విమోచన సమర సమితి ప్రకటించింది- అలెప్పీలో ఆర్గురు గాయపడ్డారట-

గత రాత్రి కొందరు దుండగులు కేరళ కార్మిక మంత్రి టి-వి-థామస్, రిజిస్ట్రేషన్ మంత్రిణి శ్రీమతి కె-ఆర్-గౌరి నివసించే భవనం మీద రాళ్లు రువ్వినట్లు శాపలా దళం రాగానే పారిపోయినట్లు ఒక ప్రభుత్వ ప్రకటన వెల్లడించింది.

ఈ వేళ రాష్ట్రంలో 2500 మంది అరెస్టయ్యారు- నిన్న అరెస్టయినవారి సంఖ్య 8210-

కేరళ కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ గోపీనాథ పిళ్లెను హత్యచేయడానికి కొందరుప్రయత్నించారనీ కొద్దిలో తప్పిపోయిందనీ కె-పి-సి-సి- సభ్యుడు మహమ్మద్ కుంజబీబ్ అను వారతనిపై కమ్యూనిస్టులు దౌర్జన్యం జరుపబోగా ప్రక్క ఇంటివారు కాపాడారనీ తనకు తెలిసినట్లు కె- పి- సి- సి- కార్యదర్శి ముస్తఫా నేడొక ప్రకటన చేశారు-

దొంగలు, హంతకులతో మంతనాలా?

కమ్యూనిస్టు ప్రభుత్వంతో రాజీకుదిరే అవకాశాలుండవని శ్రీతానుపిళ్లై వివరణ

త్రివేండ్రం, జూలై 10

"కమ్యూనిస్టు ప్రభుత్వంతో చర్చించడం వృథాశాలయాపన తప్ప ఏమీ కాదు: వారితో రాజీ అంటూ సాధ్యపడదు- ఒకవేళ చర్చలకు పూనుకోడం జరిగినా బందిపోటు దొంగతోను లేదా హంతకునితోను మంతనాలు సలిపినట్లే ఉంటుంది"అని నిన్న శ్రీ నంబూద్రిపాద్ శాపించిన ప్రకటనను విమర్శిస్తూ కేరళ పి-ఎస్-పి- అధ్యక్షుడు శ్రీ పట్టం తానుపిళ్లై నేడన్నారు-

కేరళ మంత్రివర్గం రాజీనామా ఇవ్వాలని కోరడానికి అసలు కారణాల నాయన ఇలాతెలిపారు: ఘోరమైన దుష్పరిపాలన, భీభత్సకాండ; రాజ్యాంగ బద్ధంగా పరిపాలించజాలకపోవడం; పౌరహక్కుల విషయంలో కమ్యూనిస్టులు తదితరులమధ్య వ్యత్యాసం చూపడం; పక్షపాతంతో పోలీసులను వ్యవహరింపజేయడం; ప్రజాధనం దుర్వినియోగపరిచి పార్టీకి కమ్యూనిస్టులకు ప్రయోజనం చేకూర్చడం; కమ్యూనిస్టేతరులను రాజకీయ కారణాలపై హత్యలుచేయడం; ఇంకా ఎన్నోవందల ఆరోపణలున్నాయి- వీటిమీద రాజీ ఎలా కుదురుతుంది? కాబట్టి రాజ్యాంగానుగుణంగా నిరాలస్యంగా రాష్ట్రపతి చర్యలు తీసుకోవడమే పరిష్కారమార్గం అని శ్రీ తాను పిళ్లై వివరించారు-

జనరల్ ఎన్నికలే మార్గమని ప్రధాని సూచించగా కేరళముఖ్యమంత్రి తన ప్రకటనల్లో ఆ విషయాన్ని మభ్యపెడుతున్నారని శ్రీ పిళ్లై పేర్కొన్నారు- ఆందోళనకర్తలే హింసాచర్యలకు పూనుకుంటున్నారన్నఆరోపణలను ఆయన ఖండిస్తూ యీమధ్య తనమీద తన కారుమీద రాళ్ళురువ్విన వారు కమ్యూనిస్టులుకారని శ్రీ నంబూద్రిపాద్ చెప్పగలరా అని ప్రశ్నించారు- ఈమధ్య కాల్పులను గూర్చి కమ్యూనిస్టుల హత్యాకాండల్ని గూర్చి శ్రీ నంబూద్రిపాద్ ఏమీ మాట్లాడరు- అయినా ఎంత దుష్పరిపాలన సాగిస్తున్న మంత్రివర్గమైనా బదేళ్ళు అధికారంలో ఉండాల్సిందేనని భావ్యం చెప్పగల రాజ్యాంగ పండితులు మనకు కొందరు ఉండడం చాల దురదృష్టకరం- కాని కేరళ ప్రజలు వారి అభిప్రాయాలకేమీ విలువ నివ్వరు అని శ్రీ తానుపిళ్లై ప్రకటించారు-

కేరళ పి-ఎస్-పి- ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ- శ్రీధరన్ కూడా ఒక ప్రకటనచేస్తూ జనరల్ ఎన్నికలు జరపాలని కాల్పులపై విచారణ జరిపించాలని ప్రధాని సలహా ఇచ్చినా వాటిని పాటించకుండా ప్రవర్తిస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమే నన్నారు. విముక్తి ఉద్యమకారులుమాత్రం ఎంతో నిగ్రహంతో అహింసాత్మకంగా వ్యవహరిస్తున్నందు కాయన అభినందించారు తన ప్రభుత్వం పతనంకాక తప్పదనీ ఆ స్థితిని ఎవరూ తొలగించలేరనీ నేటికయినా ముఖ్యమంత్రి గమనిస్తే మంచిదని శ్రీ శ్రీధరన్ అన్నారు-

ప్రస్తుతం కేరళలో పర్యటిస్తూ ప్రజాఉద్యమాన్ని పరిశీలిస్తున్న మాజీ యు- పి- గవర్నర్ శ్రీ కె- ఎం- మున్షీ నేడు క్విలన్‌లో పికెటింగ్ ఉద్యమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.

నిన్న అరెస్టయిన ఎం. పి. శ్రీ జినచంద్రన్‌కు నేడు వారం రోజుల ఖయిదుశిక్ష విధించబడింది.

బొంబాయి కేరళ సంఘాధ్యక్షుడు శ్రీ జి- పి- నాయర్ ప్రస్తుతం కేరళలో పర్యటిస్తూన్న సందర్భంగా నేడొక ప్రకటనలో రాష్ట్రంలో పరిస్థితిపై కేరళ ప్రభుత్వపు కంట్రోలు తప్పిందన్నారు. శాంతియుత ఉద్యమం ఇంతగా విజయవంతం కావడానికి రాష్ట్ర ప్రజా నాయకుల్ని అభినందించారు. ఉద్యమంమత ప్రయుక్తంగాలేదనీ దానికారంగు రాష్ట్రప్రభుత్వం పూయప్రయత్నిస్తున్నదనీ శ్రీ నాయర్ అన్నారు.

శ్రీ గోవిందమీనన్ ప్రకటన

కాంగ్రెసు పి- ఎస్- పి- లీగ్ సంయుక్త స్థాయీ సంఘ సభ్యుడు శ్రీ వనంపల్లి గోవిందమీనన్ ఎన్నాకులం లో ఒక ప్రకటనచేస్తూ కేరళ ఉద్యమం ప్రజా ఉద్యమమే ననీ దానికి రూపుదిద్దిన చారు రాజకీయ పక్షాల వారనీ పేర్కొన్నారు. కావాలంటే యితర రాష్ట్రాల్లో తామికూడా ఇలాంటి ఉద్యమాలు ప్రారంభించగలమని కమ్యూనిస్టులు బెదిరించడం కేవలం బెదిరింపు మాత్రమేనని త్వరలోనే తేలుతుందన్నారు- ప్రజాబలం లేనిదే ఏఉద్యమమూ విజయవంతం కాజాలదని శ్రీ మీనన్ పేర్కొన్నారు

బొంబాయి- పూనా జనతా ఎక్స్‌ప్రెస్‌లో శ్రీ శవం

హత్యారహస్యాన్ని పోలీసులు కనుగొన్న వైనం

బొంబాయి, జులై 10

బొంబాయి పూనా జనతా ఎక్స్‌ప్రెస్‌లో పూనావద్ద ఒక టంక్ పెట్టెలో శ్రీ కళేబరము బయల్పడుటలో గల రహస్యాన్ని బొంబాయి పోలీసులు తాము కనుగొన్నట్టు చెప్పుతున్నారు.

ఈ శవం భీమాబాయి మారుపేరు జానకీబాయి రామాసింధేదని పోలీసులు చెప్పుతున్నారు. వయస్సు 45 సంవత్సరాలు. ఈమె బొంబాయి పరిసరప్రాంతమగు కుంభార్ వాడలో తన మేనమామ మహాదేవ్ లక్ష్మణ్ పావర్ వద్ద ఉంటున్నది. భీమాబాయి యొక్క గదిలో మున్సిపాలిటీఉద్యోగి తుకారాం బాలకృష్ణ ఉంటున్నాడు. తుకారాం ఈ స్త్రీతో గది విషయమై తగవులాడాడట, సోమవారంనాడు ఈమెను హత్యచేసి ఒక పెట్టెలో పెట్టి పూనాకు జనతా ఎక్స్‌ప్రెస్‌లో తీసుకొని వెళ్ళాడట. తుకారాం ఈనగల కొన్నింటిని విక్రయించగా పోలీసులకు దొరికినవి. పోలీసులు తుకారాంను పట్టుకున్నారు.

రాకపోకలు

కేంద్ర ఇరిగేషన్ మంత్రి హాఫిజ్ ఇబ్రాహీం యీనెల 11వ తేదీన నగరానికివచ్చి మూడుదినాలుంటున్నారు జులై 14 ఉదయం ఆయన స్థానిక జమాయత్‌ఉల్ ఉలేమా కార్యకర్తల సభలో ప్రత్తగ్‌గట్టి మాట్లాడుతారు.

... ...

కార్మికస్థానిక స్వపరిపాలనశాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య 18వ తేదీ ఉదయం కర్నూలువెళ్తారు. లొద్దిపల్లి, యెమ్మిగుంట పర్యటించి 19వ తేదీన నగరానికి వచ్చి ఆయన మళ్ళీ 19వ తేదీ ఉదయం నిర్మల్లకుపోయి ఆరోజే తిరిగివస్తారు.

ఇండియాలో దలైలామా వ్యక్తిత్వం

ఎటువంటిదో వివరిస్తూ శ్రీజయప్రకాశ్ ప్రసంగం

న్యూఢిల్లీ, జూలై 10

టిబెటు స్వయం ప్రతిపత్తిని చైనా భగ్నపరిచిన పరిస్థితిలో చైనాకుగల టిబెటుపైని అధికారాన్ని తాము ఇక గుర్తించబోమనీ టిబెటుకు స్వయం నిర్ణయాధికారం కల్పించాలనీ చైనా అధికారాన్ని ఇదివరలో గుర్తించిన రాజ్యాలన్నీ ప్రకటించాలని నేడు శ్రీ జయప్రకాశ్ నారాయణ అన్నారు.

పంచ వ్యవహారాల భారతీయ కౌన్సిల్‌లో ఆయన ప్రసంగిస్తూ చైనావారు బలవంతులుకదా అని టిబెటు వ్యవహారంలో జోక్యం కలిపించుకోకపోవడం నైతికంగా సరయినపని కాకపోవడమటుంచి రాజకీయంగా కూడా అజ్ఞతకాగలదన్నారు- ఒకతప్పు జరిగినప్పుడు ఆ తప్పును ఇక సరిచేయడం సాధ్యం కాదని చెప్పి ఊరుకుంటే కనీసం ఫలానా తప్పు జరిగిందనికి గట్టిగా చెప్పనయినా చెప్పకపోతే ఇక ఆ తప్పు ఎన్నటికీ సర్దుబాటు కాని పరిస్థితి ఏర్పడుతుందని శ్రీ జయప్రకాశ్ అన్నారు- ఇందుకే తాను ఆసియా ఆఫ్రికాల్లోను యూరోపులోను టిబెటు సమస్యను గూర్చి ప్రజాభిప్రాయాన్ని కూడగట్టదలిచానని ఆయన అన్నారు-

దలయ్‌లామా ప్రభుత్వాన్ని టిబెటు వలస ప్రభుత్వంగా గుర్తించడానికి నిజంగా భారత ప్రభుత్వానికి యేన్నో ఇబ్బందులున్నాయి, ఈసంగతి దలైలామా కూడా సానుభూతితో గ్రహించాలి అని శ్రీ జయప్రకాశ్ అన్నారు దలయ్‌లామా శాశ్వతుడుకాడు అదే టిబెట్ ప్రభుత్వంగా ప్రజలు భావిస్తారన్నప్పుడు తనకు టిబెట్ వ్యవహారం తెలిసిన వారెవ్వరూ వ్యతిరేకులుకారని అభిప్రాయం ఉన్నదేగాని వేరుకాదనీ కాగా ఆయన ప్రకటనను కూడా మనం అర్థంచేసుకోవాలని శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారు దలయ్‌లామా మనదేశానికియాత్రకురాలేదు టిబెట్ సమస్యపై పోరాటాన్ని సాగిస్తూ వచ్చారు. కాగా ఆయనమత విషయాలకే పరిమితం కావాలని కోరడం ఆయనవ్యక్తిత్వాన్ని పరిమితపరచడమే అవుతుందని శ్రీ జయప్రకాశ్ వాదించారు.

క్విలన్ వద్దమరోకొట్లాట; ఐదుగురికి గాయాలు

కేరళ కాంగ్రెసు శాసనసభ్యునిపై రాళ్ళవాన సంఘటనకూడా

క్విలన్, జులై 10

క్విలన్‌కు 15మైళ్ళదూరంలో కొత్త రకార అనుచోట గల కోటతలలో యీఉదయం ఇరువర్గాలవారికి కొట్లాటజరిగి ఐదుగురుగాయపడ్డారు. స్థానికప్రయిమరీస్కూలువద్ద పికెటింగ్ మూలంగా యీ ఘర్షణ జరిగినట్లు ఒక ప్రభుత్వప్రకటన వెల్లడించింది.

పోలీసులందోళన్లు చేయబడింది.

త్రివేండ్రంజిల్లా బలరామపురంవద్ద యీఉదయం కేరళశాసనసభ్యుడు శ్రీ కుంటి కృష్ణనాడార్ (కాం) మరి నల్గురుగల కారుపై కొందరు రాళ్లు రువ్వారు. కొద్దిగాగాయాలుతగిలాయి వీరు ఒకపికెటింగ్ స్థలంనుండి వస్తుండగా యీసంఘటనజరిగింది. నేరస్తులు ఎవరో తెలియరాలేదని ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది.

కేరళ ప్రభుత్వంపట్ల జర్నలిస్టుల ప్రాతికూల్యంకూడా

పోలీసు అత్యాచారాలు నిరసిస్తూ జనరల్ ఎన్నికలే పరిష్కారమార్గమని తీర్మానం

కొట్టాయం, జులై 10

స్థానికమలయాళ దినపత్రిక "మలయాళ మనోరమ" చీఫ్ ఎడిటర్ శ్రీ కె-ఎం- చెరియన్ [అఖిలకేరళ వార్తాపత్రికా సంఘ అధ్యక్షుడు], భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ కె-పి-కె- పిసారోడీలు పత్రికా స్వాతంత్ర్యాన్ని భగ్నపరుస్తూ కేరళప్రభుత్వం మాటిమాటికీ జోక్యాలు కల్పించుకుంటున్నందుకు తీవ్రంగా ఆక్షేపణ తెలిపారు.

వీరిరువురు వేర్వేరు ప్రకటనలు చేస్తూ జర్నలిస్టులపై పోలీసులు అక్రమంగా దాడులుజరిపి వారి కార్యకర్మాలకు భంగం కలిగిస్తున్న సంఘటనలు చూస్తే కేరళలో పత్రికాస్వాతంత్ర్యానికిప్రతికూలంగా పోలీసుభీభత్సకాండ ప్రారంభించినట్లు భావించాల్సి వస్తున్నదన్నారు. చెరియతురకాల్పులను గూర్చి వార్తసంపిన ఒక త్రివేండ్రమ్ విలేఖరిని పోలీసుస్టేషన్‌కు పిలిపించి ప్రశ్నలు వేయడం, ఒక బస్సువద్ద పికెటింగ్‌ను ఫొటో తీయనున్న ఒక ప్రెస్ ఫొటోగ్రాఫర్‌నుండి పోలీసులు కెమేరా లాగుకొని అందులో ఫిలిం తీసివేయడం వీరుపేర్కొన్నారు ప్రజా ఉద్యమాన్ని అణచాలన్న కేరళ ప్రభుత్వం ఆతురత ప్రమాదకర విధానాలకు దారితీస్తున్నట్లు వీరు తమప్రకటనలలో హెచ్చరించారు.

అల్వాయి వర్కింగ్ జర్నలిస్టుల తీర్మానం

అల్వాయి వర్కింగ్ జర్నలిస్టుల సంఘ సర్వసభ్యసమావేశం నిన్న జరిగి కేరళ ప్రభుత్వం రాజీనామా యివ్వాలని ప్రధాని సూచించినట్లు కేరళలో జనరల్ ఎన్నికలు జరిపించాలని కోరుతూ తీర్మానించారు. ప్రభుత్వ వక్రతేరకమయిన బహిర్మండమయిన ప్రజా ఉద్యమంవలన ఏర్పడిన పరిస్థితినుండి బయటపడడానికి ఎన్నికలే మార్గమని వీరు భావించారు. ప్రధాని సలహాను కూడా తోసిరాజని ఉద్యమాన్ని అణచడానికే పూనుకొని కమ్యూనిస్టు మంత్రివర్గం అధికారంలో ఉండదలిచిన స్థితిపట్ల వీరు ఆందోళన వ్యక్తం చేశారు.

నిన్న కేరళప్రభుత్వం ఒక ప్రకటన చేస్తూ ఎలాగయినా పికెటింగ్ ఉద్యమాన్ని అణచడానికే నిర్ణయించుకున్నట్లు స్పష్టపరచిఉంది.

మరో తీర్మానంలో జర్నలిస్టులపై పోలీసుల అత్యాచారాల్ని నిరసించారు-

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, జూలై 10

ప్రారంభం	32.23
ముగింపు	32-15

తంతి తపాలా శాఖ

డివిజనల్ ఇంజనీర్, టెలిగ్రాఫ్స్ విశాఖపట్నం-4 వారు విజయవాడలో కాళేశ్వరరావు మార్కెట్ సమీపమున గల పాత టెలిగ్రాఫ్ ఆ

కేరళ పరిస్థితిపై రాష్ట్రపతికి మెమోరాండం సమర్పణ

తాము కేంద్రం జోక్యం కల్పించుకొనవలసిన ఆవశ్యకతపై నచ్చచెప్పామని శ్రీ శంకర్ వివరణ

కొత్తఢిల్లీ, జులై 10

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌కు నేడు కేరళ పి. సి. సి. అధ్యక్షులు ఆర్. శంకర్ కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వంపై వివిధ ఆరోపణలతో కూడుకొన్న 50 పేజీల మెమోరాండాన్ని అందచేశారు.

శ్రీ శంకర్ భారతాధ్యక్షునితో ఒక గంటసేపు మాట్లాడారు. వీరి సమావేశంలో కేరళ పి.సి.సి ప్రధాన కార్యదర్శి డాక్టరు హెన్రీ ఆస్టిన్ గూడా పాల్గొన్నారు.

డాక్టరు ప్రసాద్‌ను కలసినతర్వాత తమను కలుసుకొన్న పత్రికా ప్రతినిధులకు రాష్ట్రపతి తాము చెప్పినదల్లా సావధానంగా సానుభూతిపూర్వకంగా విన్నారని అన్నారు. ఎట్టి ఆలస్యం లేకుండా కేరళలో కేంద్రం జోక్యం కలిగించుకొనవలసిన ఆవశ్యకతను గూర్చి తాము రాష్ట్రపతికి నచ్చచెప్పామని క్రొత్తగా జనరల్ ఎన్నికల జరిపించవలసిదిగా కోరామని తెలిపారు.

కేరళలో ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితికి మూల కారణాలగూర్చి తాము మరియు హెన్రీ ఆస్టిన్ రాష్ట్రపతితో దీర్ఘంగా చర్చించామని కేంద్రం తీసుకొనవలసిన చర్యలను విన్నవించామని శ్రీ శంకర్ వివరించారు.

రాష్ట్రపతితో సమావేశానంతరం ఈ కేరళ కాంగ్రెసు నాయకులిద్దరూ మాజీ కాంగ్రెసు అధ్యక్షులు ఢేబర్‌ను కాంగ్రెసు ప్రధానకార్యదర్శి సాదిక్ అలీని కలిశారు. నేటిరాత్రి మద్రాస్ మీదుగా త్రివేండమ్‌కు విమానంలో వెళ్ళగలరు. రేపు సాయంత్రం త్రివేండమ్‌లో ఈ మెమోరాండం ప్రతి కేరళ గవర్నర్‌కు ఇవ్వబడగలదు. ఆదివారంనాడు త్రివేండమ్ మరియు ఢిల్లీలలో ఈ మెమోరాండం ప్రతికలకు విడుదల చేయబడగలదు.

స్వతంత్రపార్టీమొగ్గు

పెట్టుబడిదారీ విధానం వైపేనని శ్రీ గాడ్గిల్

సాంగ్లి, జులై 10

క్రొత్తగా ఏర్పరచబడిన స్వతంత్ర పార్టీ క్రమంగా దేశంలో సోషలిస్టు వ్యవస్థా నిర్మాణానికి కాంగ్రెస్ వలె ఆశయాన్ని కల్గిలేనట్లుగాను పెట్టుబడిదారీతత్వంవైపు మొగ్గు చూపేదిగాను కాన్పిస్తున్నదని పంజాబ్ గవర్నర్ ఎన్. వి. గాడ్గిల్ అన్నారు.

ఇక్కడ రోటరీక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ గాడ్గిల్ కాంగ్రెస్ ప్రణాళికాబద్ధంగా దేశ ప్రగతిని సాధించ దలుస్తున్నదని వివరించారు.

మాస్కోలో శ్రీ హుమాయూన్ కబీర్

మాస్కో, జులై 10

భారత ప్రభుత్వ సాంస్కృతికవ్యవహారాల శాస్త్రీయపరిశోధనల మంత్రి హుమాయున్ కబీర్ సోవియట్ సాంస్కృతికమంత్రి ఎన్.ఎ. మిఖాయ్‌లోవ్ విదేశాలతో సాంస్కృతిక వ్యవహారాల స్టేట్ కమిటి చైర్మన్ జి. ఎ. ఝుకోవ్‌ను కలిశారు.

శ్రీ కబీర్ సోవియట్ అకాడమీ ఆఫ్ ఆర్టునుదర్శించారు. అక్కడవీరికి అకాడమీ అధ్యక్షులు బోరిస్ ఐగాన్‌సన్ ఒక మెడల్‌ను, ఒక బ్యాడ్జిని బహూకరించారు.

కాశీ హిందూ విశ్వవిద్యాలయం

నిన్నటినుండి ప్రారంభం

వారణాసి, జులై 10

బనారస్ హిందూ విశ్వవిద్యాలయ నూతన విద్యా సంవత్సరం నిన్న ప్రారంభమైనది. ఈవిశ్వవిద్యాలయపు అరు కళాశాలలు తెరువబడినవి. అన్నింటిలో విద్యార్థుల అటెండెన్సు సాధారణంగానే ఉన్నది. గత సంవత్సరం విద్యార్థుల ఆందోళన కారణంగా ఈ విశ్వవిద్యాలయం రెండు నెలలపాటు మూసివేయబడినది. ప్రధానివెహ్రూ, ఉప రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ కేంద్ర విద్యామంత్రి డా॥ కె. ఎల్. శ్రీమాలి, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షులు సి. డి. దేశ్‌ముఖ్ వివిధ రాష్ట్రాల గవర్నర్లువిశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్లు శుభసందేశాల పంపారు.

ఆంధ్రప్రదేశ్ వడ్డెర తృతీయ మహాసభ

గుంటూరు, జులై 10

గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా జూలకల్లు గ్రామములో ఆంధ్రప్రదేశ్ వడ్డె మహాజనసభ ది. 5-7-59 తేదీన జరుపబడినది. తత్సందర్భములో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రణాళిక శాఖామాత్యులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారు పబ్లిక్ వర్క్సు శాఖామాత్యులు శ్రీ తె. వి. నరసింగరావుగారు, ఆంధ్రప్రదేశ్ ఎగువశాసనసభ సభ్యులు శ్రీ బొజ్జా ఆదినారాయణరావుగార్లకు జూలకల్లు గ్రామపౌరులు మంగళవాద్యముల తో ఘనస్వాగతమిచ్చిరి. చేనేత పారిశ్రామికులు ప్రత్యేకట్టి నాయకులయందు వారి విశ్వాసమును ప్రకటించిరి. ఊరేగింపులో చుట్టుపక్కల గ్రామాదులనుండి వేలాది ప్రజలు వచ్చి పాల్గొనిరి.

గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రణాళిక శాఖామాత్యులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగినది. ప్రారంభకుడుగా శ్రీ బొజ్జా ఆదినారాయణరావు ఎం.ఎల్.సి. గారు ప్రారంభోపన్యాసముచేసిరి. శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారు వారి అధ్యక్షోపన్యాసములో ప్రభుత్వం చేస్తున్న కార్యకలాపములు, భూసంస్కరణలు సహకార సేద్యము వడ్డెర కులస్తుల దుస్థితిని గురించి ప్రసంగించిరి. వడ్డెర మహాసభ వారు సమర్పించిన స్వాగత పత్రమునకు సమాధానము చెప్పుతూ వారిలోక్కెలు సమంజసమైనవని వాటిని తగురీతి పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని నుడివిరి.

జూలకల్లు గ్రామ మండలకాంగ్రెస్ సంఘము, జూలకల్లు, కరాలపాడు గ్రామపంచాయతీబోర్డువారు సమర్పించిన స్వాగత పత్రములకు తగురీతి సహాయము చేసెదనని చెప్పిరి. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సభ్యులు నందేల అలాసేయిలు రెడ్డిగారి వందన సమర్పణతో సభ ముగింపబడెను.

సభ జయప్రదమగునట్లుగా ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖామాత్యులు గౌ. పి. భగవంతరావుగారు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ పి. శాలేశ్వరరావుగారు, ఢిల్లీనుంచి వెనుకబడిన జాతుల కమిషన్ గారున్ను భారతీయ ఆదిమజాతి సేవాసంఘ సెక్రటరి గారున్ను సందేశములను పంపిరి.

గుంటూరుజిల్లా సంఘమునకుగాను యీ క్రింది వారిని కార్యనిర్వాహక వర్గము ఎన్నుకొనబడినది:—

అధ్యక్షుడు: శ్రీ చల్లాబాలయ్య, ప్రధాన కార్యదర్శి: శ్రీ బి. నారాయణ, కార్యవర్గ సభ్యులు:- కుంచపు సుబ్బులు, బస్తుల వెంకయ్య, చల్లా యేసోబు, చల్లా వెంక టేశ్వర్లు, వల్లెపు వెంకటేశ్వర్లు. తురకాచినబాలయ్య జరుసు వెంకటేశ్వర్లు, పి. రామయ్య, నూరెలత్మయ్య, వేములచినమల్లయ్య, బస్తుల బాలయ్య, చల్లా ముసలయ్య, తురకా బాలగుర్వయ్య.

సూర్యాపేటలో రాజకీయ చర్చా గోష్ఠి

(స్వ. వి)

గోరంట, జులై 10

ఈనెలలో సూర్యాపేట స్థానికంగా రాజకీయ చర్చాగోష్ఠి సమావేశాన్నొకటి జరుప నిశ్చయించబడినట్లుగా అనధికారయుతంగా తెలుస్తున్నది.

ఈ సమావేశంలో దేశంలో రోజురోజుకు రాజకీయ సంక్షోభం ఏర్పడి ప్రజాస్వామ్య భద్రతకుభంగంవాటిల్లు స్థితినిగూర్చి చర్చలుజరిపి తగు నిర్ణయాలు రూపొందించుటకే ఈ సమావేశం ఏర్పరచబడినట్లుగా తెల్పబడుతోంది.

ఈ సమావేశంకు సోషలిస్టుడెమోక్రాటిక్ పార్టీముఖ్యులు. శ్రీయుతులు డా॥ చెన్నారెడ్డి, బొమ్మకంటి సత్యనారాయణరావు గౌతు లచ్చన్న గార్లను ఆహ్వానించనున్నట్లు తెలియవస్తోంది.

పేకమీషన్ రిపోర్టు

వచ్చే నెల ప్రభుత్వానికి సమర్పణ

కొత్తఢిల్లీ, జులై 10

వచ్చే ఆగస్టులో ప్రభుత్వానికి పేకమీషన్ తనవివేదికను అందచేస్తుంది.

పేకమీషన్ తనవివేదికను ఇప్పుడు తుదిరూపు ఇస్తున్నది.

వీలయినంత త్వరలో యీ పనిని పూర్తిచేసి ప్రభుత్వానికి అందచేయవలెనని ప్రయత్నిస్తున్నది. వచ్చే నెలలో ప్రభుత్వానికి ఈ నివేదిక సమర్పించబడగలదు.

వికారి సం॥ ఆషాఢ బహు॥ పంచమి ఉ 9-40 నుండి మ 12-1 రా వ 7-9 మొ: 8-44 వరకు (శాలివాహన శకము: 1881) 1959 జులై 11 శనివారము

కారుణ్యము

"ఏనీటికైనను గమ్యస్థానము సముద్రమేయని ఉపనిషత్తులలోగలదు. సముద్రము వైపుకు పయనించు నీటికెట్టి గొయ్యి యెదురైనను ఆనీరు అందులోనికి పారబడును. గోతిని నింపుటతోనే ప్రయాణము ఆగిపోయి అందులోనే ఆహుతి కావలసి వచ్చినను నీటికి దుఃఖము కలుగదు. ఈ విధముగ కరుణాగమనము దగ్గరనుండిదూరము వరకు కొనసాగవలెను."

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 జులై 11 శనివారము

ప్రభుత్వ కార్యాలయాలలో ఆలస్యాలు

నాలుగు రోజుల క్రిందట మానుకోటనుండి మా విలేఖరిపంపిన వార్తయొకటి పత్రికలలోప్రకటితమైనది. 1956 సంవత్సరము నుండి ఇప్పటివరకు అనగా సుమారు మూడు సంవత్సరాలలో మానుకోట డివిజన్‌లో అనగా మానుకోట. ములుగు, నర్సంపేట తాలూకాలలో పరిష్కారము కాకుండ నిలిచియున్న కేసుల వివరాలు యీ వార్తలో తెలియజేయబడినవి. ఈ వార్త ప్రకారము యీ విధముగా పరిష్కారము కాని కేసులసంఖ్య నాలుగు నూర్లవరకు కలదని తెలియుచున్నది. ఈ వివరాలు రెవెన్యూ పరిపాలనకు గౌరవము కలిగించునవిగా లేవు. పరిపాలనా వ్యవస్థ యొక్క మందగమనానికి యీ వివరాలు మంచి నిదర్శనాలుగా నున్నవి.

ఇటువంటి వార్తలు మాకు మరికొన్ని జిల్లాలనుండి కూడ చేరుచున్నవి. కేవలము రెవెన్యూ శాఖలోనే కాక ఇతర శాఖలలో కూడ వ్యవహారాల నిర్వహణలో అమితమైన ఆలస్యము జరుగుచున్నట్లు మేము అనేకులనుండివినుచున్నాము. ఈ పరిస్థితి యేమాత్రము తృప్తికరమైనది కాదు. ఈ విషయమై ప్రజలలో విశేషించి కార్యాలయాలకు పరులమీద వెళ్ళువారి యందు తీవ్ర అసంతృప్తి వ్యాపించియున్నది. అందుచేత ప్రభుత్వము యీ విషయమై పరిశీలించి, పరిపాలనా చక్రముయొక్క గమనమును కొంత త్వరితముగావించవలసిన ఆవశ్యకత కలదు.

తాలూకాలలోను, జిల్లాలలోనేకాక రాజధాని నగరమునందలి కార్యాలయాలలో గూడ ఇటువంటి ఆలస్యాలు సామాన్య సంఘటనలుగా నున్నవని, యీ రంగములో అనుభవము కలిగిన వారి వలన మేము వినినాము. ఏదైన ప్రభుత్వ కార్యాలయములో పనియున్నచో, ఫయిలు వెంబడి మనిషి నడిచిననే కాని అది ముందుకు జరుగదని చెప్పబడుచున్నది. పల్లెటూరి వారు, రాజధానీ నగరానికి తమ వ్యవహారాల పరిస్థితులను తెలుసుకొనవలెననినచో, ఒకరినో ఒకరిని ఆశ్రయించి, వారి ద్వారా బహు వ్యయప్రయాసలతో ఎంతయో కాలము గడిపిన తరువాతకాని వారికి తమ వ్యవహారాల పరిస్థితి తెలుసుకొను అవకాశము కలుగుట లేదని మాతో కొందరు స్వయముగా తెలిపియున్నారు. మొత్తముమీద ప్రభుత్వ వ్యవహారాలలో సాధారణముగా ఆలస్యము జరుగుచున్నదను సంగతి నిర్వివాదాస్పదమైనది.

ప్రభుత్వ కార్యాలయాలలో రెడ్‌టేప్ విజృంభణవలన యీ ఆలస్యాలు హెచ్చుగా జరుగుచున్నవని చెప్పబడుచున్నది. ప్రభుత్వానికి యేదైన విజ్ఞప్తి చేసికొనినప్పుడు లేక యేమైన ప్రశ్నినప్పుడు దానికి సమాధానము దొరకని నిదర్శనాలు యెన్నియో కలవని చెప్పబడుచున్నది. రాజధానీ నగరపు కార్యాలయాలలోనే ఇటువంటి సంఘటనల నిదర్శనాలు కనుపించినప్పుడు, ఇక జిల్లాల పరిస్థితిని గూర్చి ప్రత్యేకముగా చెప్పవలసిన ఆవశ్యకత లేదు. మంత్రులు జిల్లాలలో పర్యటించినప్పుడు అక్కడి కార్యాలయాలయందు వ్యవహారాల నిర్వహణలో జరుగుచున్న ఆలస్యాలనుగూర్చి విచారణచేసి పరిశీలించిన బాగుండగలదు. ఇటువంటి ఆలస్యాలను నిరోధించుటకు కావలసిన కట్టుదిట్టాలను చేయవలసిన అవసరము ఎంతయోకలదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో యీ పరిస్థితి యెంతమాత్రము అఖిలషణీయము కాజాలదు. శీఘ్రముగా, సమర్థవంతము, నిష్పాక్షికముగా, పరిపాలనా వ్యవహారాలు జరుగుట వాంఛనీయము. ఇందుకు అనుగుణముగా ప్రభుత్వము తగు యేర్పాటులను గావించి, ప్రజానీకానికి సౌకర్యము కలిగించవలసి యుండును.

విచక్షణా రహితంగా వాటాపత్రాల జారీ

అవినీతి పద్ధతులు అరికట్టడానికి నియమావళి

న్యూఢిల్లీ, జులై 10

వాటాపత్రాలు జారీచేసే పద్ధతికి సంబంధించి భారతప్రభుత్వం కంపెనీల చట్టం క్రింద నియమావళి రూపొందించారు

కంపెనీ డైరెక్టర్లబోర్డు తీర్మానం పుంటేనే, వాటాపత్రాలు జారీచేయాలని యీ నియమావళి నిర్దేశిస్తోంది. ఈ సర్టిఫికేటు ఫారాలనూ, యిందుకు సంబంధించిన యితర పత్రాలనూ భద్రంగా దాచే బాధ్యత కంపెనీ తాలూకు కొద్దిమంది ఆఫీసర్లపైనే వుండాలి. ఈ పత్రాలు పోయినప్పుడు నకళ్ళు జారీచేయడం-యీ మొదలైన విషయాలను గురించికూడా నియమాలు రూపొందించారు.

కంపెనీలు విచక్షణారహితంగానూ ఒక్కొక్కప్పుడు దురుద్దేశంతోనూ రెండేసి,మూడేసిసార్లు వాటాపత్రాలు యిచ్చే పద్ధతిని అరికట్టడానికి యీ నియమావళిని రూపొందించారు. ఈ నియమావళిని రూపొందించేప్పుడు దేశంలోని ముఖ్యమైన వాణిజ్య మండలులతో సంప్రదించారు.

వాటాపత్రాలు జారీ చేయడానికి సంబంధించి ప్రస్తుతం కంపెనీచట్టంలో వున్న నిబంధనలను తగిన పరవరణల ద్వారా కట్టుదిట్టం చేయాలనిగూడా తలపెట్టారు. ప్రస్తుతం పార్లమెంటు సంయుక్త సంఘం పరిశీలనలో వున్న 1959వ సంవత్సరపు కంపెనీల (సవరణ) బిల్లులో యీ సవరణలను చేర్చారు.

ఇండియా యు.ఎస్.ల మధ్య సద్భావ సాధన

అమెరికన్ పారిశ్రామిక వేత్తలు విరివిగా భారతదేశం చూడాలని శ్రీ తాతా

న్యూయార్క్, (ఎ ప్రెస్ ఆఫ్ ఇండియా) జులై 10

హెచ్చుమంది అమెరికన్లు ఇండియా సందర్శించాలనీ, తద్వారా సద్భావ సాధనకు కృషిచేయాలనీ భారత పారిశ్రామిక వేత్త జె. ఆర్. డి. టాటా అన్నారు.

పార్కర్ ఫౌంటెన్ పెన్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంటు జాన్ పార్కర్ ఆహ్వానమీద అమెరికాలో పర్యటిస్తున్న శ్రీ తాతా ఇక్కడ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అమెరికన్ మధ్య పశ్చిమ పారిశ్రామికులను చూడగలగటం ఒక అమూల్య అనుభవంగా తాను పరిగణిస్తున్నానన్నారు.

"వ్యక్తిగతంగా చేసే ఇటువంటి పర్యటనలు గొప్ప సద్భావం సాధించగలవని నా ఉద్దేశం" అన్నారు శ్రీ తాతా. "ఈ మధ్య-పశ్చిమ పారిశ్రామిక వేత్తలను భారతదేశానికి ఆహ్వానించవలసిందిగ నేను భారతీయ పారిశ్రామిక వేత్తలకు చెప్పాలనుకుంటున్నాను" అన్నారాయన.

శ్రీ తాతా భారత దేశీయ ఆర్థిక వ్యవస్థ- విదేశ వాణిజ్యంగుంచి వివరించారు. స్వాతంత్ర్యసిద్ధి అనంతరం మా ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి రంగంలోకి ప్రవేశించటం మినహా ఇండియాలో మాకు స్వేచ్ఛావ్యాపారం ఉన్నది. భారత ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో ప్రవేశించటంలో ప్రాతిపదిక కీలక పరిశ్రమలనరకే పరిమితం కావాలనే విధానాన్ని అవలంబించింది అన్నారు.

"అయితే ప్రయివేటు సంస్థ క్రింద ఉన్న కీలక పరిశ్రమలను మాత్రము ప్రజాప్రభుత్వం కదలించదలచలేదు. అందువల్లనే తాతా కంపెనీ స్వేచ్ఛా వ్యాపారంలో జాయింటుస్టాక్ కంపెనీ క్రింద తమ ఉక్కు కర్మాగారాన్ని సొంతంగా నడుపుకుంటున్నది" అన్నారు.

తనసంస్థ వాణిజ్య తరగతిలో లేనందున రష్యాతోగానీ, కమ్యూనిస్టు చైనాతోగానీ వ్యాపారం చేయలేదు అన్నారాయన. రష్యా తేయాకు, వార,సుగంధ ద్రవ్యాలవంటి వస్తువుల మారకం, అమ్మకం విషయంలోనే ముఖ్యంగా ఆసక్తి కలిగి ఉన్నదన్నారు.

"ఇండియా, రష్యా, కమ్యూనిస్టు చైనాలమధ్య వ్యాపారమైతే పొగుతున్నది గాని, ఇండియా ఎగుమతి దిగుమతి వ్యాపార ప్రమాణాన్ని మొత్తంగాచూస్తేమాత్రం ఆదేశాలతో జరిగే వ్యాపారము చాలా స్వల్పం" అన్నారు శ్రీ తాతా.

తెలంగాణా రాజకీయ బాధితులకు సౌకర్యాలు

ప్రభుత్వ నిర్ణయాలకు హర్షం

ఖమ్మం, జులై 10

తెలంగాణా రాజకీయ బాధితులను గుర్తిస్తూ వారి కుటుంబపిల్లలకువిద్యా సౌకర్యములను వారితో సాటి వయసుమీరిన రాజకీయ బాధితులలో విద్యా యోగ్యతలనుబట్టి,అవసరమైన పక్షంలో విద్యాయోగ్యతలను కూడా సడలించి, ప్రభుత్వశాఖలలో తగిన ఉద్యోగావకాశములను ఏర్పరచుటకు అంగీకరిస్తూ ప్రకటించినందులకు ప్రభుత్వానికీ, ముఖ్యమంత్రిగారికీ మరియు ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులకు తెలంగాణా రాజకీయ బాధితుల కన్వెన్షన్ ఆర్గనైజర్స్ శ్రీయుతులు ప్రేమరాజ యాదవ, డా॥ పి. టి. వెంకటాచార్య గారలు హృదయపూర్వకాభినందనలు తెలియజేశారు.

పైనదుపాయములవల్ల, తెలంగాణా రాజకీయ బాధితుల సమస్యలు చాలావరకు తీరిపోయినవని తమ ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వంవారు ప్రకటించిన విధంగా యెట్టి విద్యాయోగ్యతలు లేకుండా అవకాశములోల్పోయిన రాజకీయ బాధితులుతమ జీవితం గడుపుకోజాలని స్థితిలోవుండి కూడా ఈనాటివరకూ కాంగ్రెస్ సంస్థలో పనిచేస్తూ అనేక బాధలకు గురిఅవుతూన్న వారున్నారు. కావున ఇట్టి వీర కార్యకర్తలను కూడాదృష్టియందుంచుకొని వారి వరకు భూపనిని కలిగించడం సముచితం కాగలదని కూడా పై అర్గనైజర్స్ తెలియజేశారు.

శ్యామప్రసాద ముఖర్జీ స్మారక సభ

ఏలూరు, జులై 10

ది 5-7-59 వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఏలూరు గాంధీ ఆంధ్ర జాతీయ మహావిద్యాలయంలో స్థానిక మండల జనసంఘ సమితి ఆధ్వర్యాన స్వర్గీయ డా॥ శ్యామప్రసాదముఖర్జీ స్మారకసభ జరిగెను. సభకు సుప్రసిద్ధ స్థానిక న్యాయవాదులు శ్రీ పండ్రంగి రాజేశ్వరరావు బి.ఎ. బి.ఎల్. గారు అధ్యక్షత వహించిరి. సభలో మండల జనసంఘ అధ్యక్షులు శ్రీ పల్లా వెంకటశాస్త్రిగారు శ్రీ ఎస్. రాజగోపాలాచార్యులుగారు, శ్రీవి. రెడ్డమ్మారావుగారు డా॥ ముఖర్జీ జీవిత విశేషములగురించి మాట్లాడుతూ వారిరాజకీయ హత్యవల్ల ప్రభుత్వవైఖరిని తీవ్రముగా విమర్శించిరి. తరువాత డా॥ ముఖర్జీ తదితరుల దేశభక్తి త్యాగాన్ని వర్ణించే గేయాన్ని శ్రీ కరిదికట్టు భాస్కరరావుగారు రచించి వినిపించిరి. శ్రీ మాటూరి వీరాంజనేయులు గారి వందన సమర్పణతో సభ జయప్రదముగా సమాప్తమైనది.

సమగ్రమైన భూసంస్కరణల శాసనాలు

అన్ని రాష్ట్రాలలో తేకుంటే ఆందోళనను సృష్టించగలమని హెచ్చరిక

త్రిచూర్, జులై 10

అఖిలభారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి భవానీసేన్ తమ సభ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వాలకు భూసంస్కరణల విషయంలో ఒక అల్టిమేటం ఇవ్వదలుస్తున్నదని తెలిపారు. కేరళ ప్రభుత్వపు భూ సంస్కరణల చట్టము చాలా సమగ్రంగా అభ్యుదయకరంగా ఉన్నదని మిగతా రాష్ట్రాల్లోగూడా అక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈసంవత్సరాంతంలోగా ఇట్టిశాసనాలు చేయాలని లేనిచో తాము కేరళలోగాని ఇతర రాష్ట్రాలలోగానిఎన్నడూ కాంగ్రెస్ నాయకులు చూచి ఎరుగనట్టి శ్రామిక ప్రజాందోళనను సృష్టించగలమని వీరు పేర్కొన్నారు.

ఇక్కడ ఒకబహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీసేన్ చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం ప్రజాందోళన కారణంగా రాజీనామాఇవ్వాలని కేంద్రప్రభుత్వం కోరే పక్షంలో ఇతర రాష్ట్రాలలో గూడా అదే విధానాన్ని అనుసరించవలసి రాగలదని హెచ్చరించారు.

కేరళ ప్రభుత్వ అభ్యుదయకర విధానాలు

జులై 21 న సమ్మెకై ఎ. పి. టి. యు. సి. పిలుపు

హైదరాబాద్, జులై 10

"కేరళ ప్రభుత్వం కార్మికులకై లోనసు గ్యారంటీ స్కీమును ప్రవేశపెట్టినది. ఫ్యాక్టరీల మూసివేతల నిరోధానికి తగిన కట్టుదిట్టాల చేసినది. పరిలోనుండి తొలగింపబడిన కార్మికులకు ఉచిత న్యాయ సహాయాన్ని సమకూరుస్తున్నది. అట్టి వారికి తీసివేత కాలపు అలవెన్సును ఇస్తున్నది. అన్ని తరహా ఉద్యోగులకు వేతనాల పెంచినది. విద్యా వ్యవసాయ రంగంలో అభివృద్ధికరమైన సంస్కరణల ప్రవేశపెట్టినది. కార్మిక సహకార సంస్థల నెలకొల్పినది. ఇక మిగతా రాష్ట్రాలలోని కాంగ్రెసు ప్రభుత్వాలు మచ్చుకైనా ఇట్టి అభ్యుదయకర చర్యలలో ఒక్కదానిని గూడా తీసుకొనలేదు. కావున కేరళ ప్రజాప్రభుత్వాన్ని శ్రామికవర్గం ప్రజాస్వామ్యప్రియులు అన్ని విధాలా బలపరచాలి" అని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఈనెల 21 న సాధారణ ఆకస్మిక సమ్మెను జరుపుటకు పిలుపునిస్తున్నది. ఈసమ్మె కేరళలో జరుగుతున్న ఆందోళనకు మరియు కాంగ్రెస్ నాయకత్వం వహిస్తున్న విధానానికి వ్యతిరేకంగా ఉద్దేశింపబడినది.

ఈసమ్మెలో లక్ష కార్మికులయినా పాల్గొనగలరని ఎ. పి. టి. యు. సి. అంచనా.

సింగరేణి గనుల్లో బొగ్గుఉత్పత్తి

గత నెలలో 187781 టన్నులు

హైదరాబాద్, జులై 10

సింగరేణి బొగ్గుగనుల్లో ఈసంవత్సరం జూన్ నెలలో 187781 టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగినది. గత సంవత్సరం ఇదే నెలలో జరిగిన బొగ్గుఉత్పత్తి 168329 టన్నులు.

ఈ సంవత్సరం జూన్ ఆఖరువరకు జరిగిన బొగ్గు ఉత్పత్తి 1091148 టన్నులు. గత సంవత్సరపు తొలి అర్ధభాగంకన్నా ఇది 55919 టన్నులు హెచ్చు.

సింగరేణి కాలరీస్‌లో 350మంది ఫిల్లర్ల సమ్మె

ఈనెల 6 వ తేదీనుండి

హైదరాబాద్, జులై 10

రెండు రోజుల వేతనాలు తమకు దొరుగలేదని ఈ నెల 6 వ తేదీనుండి కొత్తగూడెంద్వ సింగరేణికాలరీస్‌లో పనిచేసే 350 మంది ఫిల్లర్లు సమ్మెచేస్తున్నారు.

ఆనందఖని 6 వ ఇన్‌క్లైయిన్‌లో 107 మంది ఫిల్లర్లు తొలి షిఫ్టునుండి జులై 1 వ తేదీన పని చేయడంమానివేశారు. వీరి పనిమానివేతకు కారణం గనిలోనికి వెళ్లే క్రోవలో పైకప్పు కూలి పడటమయిఉన్నది. దీనికిగాను తగిన మరమ్మతు మేనేజిమెంట్ చేసినది. తగిన వెలుతురుగాలి వచ్చే ఏర్పాట్లు చేసిన తరువాత పనిలోనికి కార్మికులు వెళ్ళుచున్నది. కాని పనివారలు గనిలోనికి వెళ్ళిచూచి తమకు తగినంత గాలివెలుతురులేదనిచెప్పారు. పనివారలు జూన్ 26, 27 తేదీలలో గనిలోనికి వెళ్ళి ఏమీ పనిచేయలేదని అందువల్ల ఆరెండు రోజుల వేతనాన్ని ఇవ్వేందుకు మేనేజిమెంటు నిరాకరించినది. దీనిపై వీరి సమ్మె ప్రారంభమైనది. కార్మిక నాయకులు ప్రయత్నం చేసినా ఈ రెండు రోజులకు సంబంధించిన ఇచ్చుటకుగూడా మేనేజిమెంటు వారు అంగీకరించలేదు. సమ్మె జరుగుతున్నా పరిస్థితి ప్రశాంతంగానే ఇచ్చుట గలదు.

విమానాలలో రేడియోలు వగైరాల ఉపయోగం

బొంబాయి, జులై 10

ఇంటర్నేషనల్ ఎయిర్ లైన్సులో ప్రయాణం నిమిత్తం వారు పోర్టెబుల్ రేడియోలను ఇతర ఎలక్ట్రానిక్ యంత్రాలను ఉపయోగించరాదనికోరుచున్నది. ఇందువల్ల వీనిధ్వనులను ఎయిర్ క్రాఫ్ట్ నావిగేషన్ రిసీవర్‌లు స్వీకరించడంతో పొరపాట్లు జరుగుతున్నాయట.

వనమహోత్సవంలో చెట్లనాటు కార్యక్రమం

జిల్లాలవారీగా కోటా

హైదరాబాద్, జులై 10

ఈఏడు వనమహోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలలో 9256500 చెట్లు నాటుటకు నిర్ణయించబడినది. వాని వివరాలు జిల్లాల వారీగా ఇలా ఉన్నాయి:—శ్రీకాకుళం 1818500 విశాఖపట్టణం 300000 తూర్పుగోదావరి 265000 పశ్చిమగోదావరి 490000 కృష్ణా 598000 గుంటూరు 448000 నెల్లూరు 1500 వేలు చిత్తూరు 5 లక్షలు కడప 8 లక్షలు అనంతపురం 367 వేలు కర్నూలు 2 లక్షలు హైదరాబాదు 333 వేలు నిజామాబాదు 2 లక్షలు కరీంనగర్ 1 లక్ష మహబూబ్‌నగర్ 2 లక్షలు వరంగల్ లక్ష ఖమ్మం 337 వేలు నల్లగొండ 2లక్షలు మెదక్ 250 వేలు ఆదిలాబాదు 250 వేలు.

సిద్దలూరులో సహకార వ్యవసాయ సంఘం

హైదరాబాద్, జులై 10

సిద్దలూర్ గ్రామంలో సహకార వ్యవసాయ సంఘాన్ని ఏర్పరచు ప్రతిపాదనను విశాఖపట్టణం రెండవస్థాయి జిల్లా ప్లానింగ్ మరియు డెవలప్‌మెంట్ కమిటి బలపరచినది. .....

బాపూజీ సేవాసంఘ కార్యాలయం

[స్వకీయ విలేఖరి]

గుంటూరు, జులై 10

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ సోషల్ వెల్ఫేర్ అడ్వయిజరీ బోర్డు సభ్యురాలు శ్రీమతి ఆర్. రత్నాబాయి ఎం ఏ. గారు బాపూజీ సేవాసంఘ కార్యాలయాన్ని సందర్శించి అచ్చట జరుగుచున్న కార్యక్రమాలను పరిశీలించారు-

అల్లిక, కుట్టుపనులు, నవారు నేత, బుట్టల అల్లిక — ఈ మొదలయిన కార్యవిభాగాలను పరిశీలించారు. కేంద్రం అధ్యక్షులు శ్రీ క్రొత్త వెంకటేశ్వర్లు, కార్యదర్శి వి వెంకటరత్నం గారలు కేంద్రంలో జరుగుచున్న పనులను శ్రీమతి ఆర్. రత్నాబాయి గారికి విశదీకరించారు కేంద్రానికి ఆర్థిక సహాయం గావాలని వారినికోరటం జరిగింది. తగిన విధంగా ప్రభుత్వానికి ఆర్థిక సహాయం విషయంలో సిఫార్సు చేయగలనని ఆమె తెలియజేశారు.

నగరంలోని పలువురు పెద్దలు, సంఘ సభ్యులు సమావేశానికివచ్చారు. తేనీటి విందు జరిగింది.

ఆకాశవాణి సంగీత సంచిక ఉ 9-40 నుండి మ 12-1 రా వ 7-9 మొ: 8-44 వరకు

నేటి కార్యక్రమాలు

ఆకాశవాణి సంగీత సంచిక ఉ 9-40 నుండి మ 12-1 రా వ 7-9 మొ: 8-44 వరకు

ఎగుమతి వివరములు

మెసర్స్ కల్వంసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్, ఫోన్ 4412.

హైదరాబాద్, జులై 10

పల్లా ఒక్కంటికి	130 శేర్లు
కొడ్డుతియ్యం	64-0-0 64-8-0
వెంట్రుక్లు కొ.	66-8-0 66-8-0
పాంబర్లు పా.	75-0-0 76-0-0
కొత్తపాంబర్లు	70-0-0 74-0-0
మాకలు	88-0-0 46-0-0
వరంగల్ పాంబ పా.	76-0-0 78-0-0
శంధులుపెద్దవి కొ.	62-0-0 63-0-0
శంధులుచిన్నవి కొ.	50-0-0 53-0-0
మిసుమలు	54-0-0 66-0-0
సెనగలు కొ.	46-0-0 47-8-0
తెల్లం	6 -0-0 68-0-0
పెసర్లు కొ.	56-0-0 58-0-0
తెల్లజొన్నలు	48-0-0 5 -0-0
పచ్చజొన్నలు	40-0-0 42-0-0
మిరపకాయలు	226-0-0 265-0-0
పసుపు	76-0-0 86-0-0
వుల్లిగడ్డ కొ.	18-0-0 21-0-0
చింతపండు కొ.	120-0-0 150-0-0
వల్లపులపలు	40-0-41-0-0
తెల్లనువ్వులు	100-0-0 115-0-0
పెద్ద కందిపప్పు	88-0-0 92-0-0
చిన్న కందిపప్పు	82-0-0 84-0-0
పెసరపప్పు	54-0-0 57-0-0
పెసరపప్పు	86-0-0 9 -0-0
మినుపపప్పు	74-0-0 75-0-0
లంకపిండి	68-0-0 69-0-0

12 శేర్ల మణుగు

అల్లం	16-8-0 17-8-0
యెల్లిగడ్డ	9-0-0 9-8-0
పల్లుకూనె	18 8-0
అలగడ్డలు	6-8-0 7-0-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు హెచ్చించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

వెండిబంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం -4890

హైదరాబాదు,	జు 10
బంగారం	117-75
ఆర్నోల్ చీపులు	118-25
పదరసు	79-0
వెండి 100 తు.	194-00
చిల్లర తు 1	1-97

రేడియో కార్యక్రమము

హైదరాబాద్-ఎ

405-4 మీ (740 కిలోసై)

ఆదివారం, జూలై 12

ఉ 6-30 సుప్రభాత్ (రి), 6 35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 మంచాకిని [సంస్కృత కార్యక్రమము] 7-30 విజయవాడనుండి 7-45 సంగీత శిక్షణ 8 00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 శంకర్. సితార్ 8.45 పిల్లలకు కొత్తపాటలు [ఉర్దూ] 9-00 పిల్లల కార్యక్రమము [ఉర్దూ] 9 30 ప్రసార సమాప్తి.

మ 12-30 చిత్రజగత్ [రి], 1-00 రంగవల్లి 1 30 జానపద గేయాలు [ఎ.రి], 1-50 తె-వా, 2 00 శాస్త్రీయ సంగీతం [రి] 2-10 ఉ-వా, 2 20 బాలవినోదం 3-00 తరుణభారతి 4 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి,

సా 6 00 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాంతీయ వార్తలు 6-15 నగరవాణి 7-00 తె-వా, 7-15 కన్నడములో కార్యక్రమము 7-30 ఉర్దూలో నాటిక 8 00 చిత్రసీమ [రి], 8-30 ఢిల్లీనుండి రిలే 8 50 సుగమసంగీతం [రి], 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 జానపద గేయాలు [విజయవాడ నుండి రిలే] 9-50 సుగమసంగీతం [ఎ.రి], 10 00 భక్తిరంజని 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42-02 మీ (7140 కిలోసై)

ఉ 6 30 హైదరాబాద్ ఎ వలె 8-45 జయలక్ష్మి సంతానం 9 30 ప్రసార సమాప్తి.

30.86 మీ [9720 కిలోసై]

మ. 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీతం [రి], 2-20 హైదరాబాదు ఎ వలె 4-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

60.14 మీ [4988 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఆర్. జానకీదేవి 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు [840 కిలోసై]

ఉ॥ 6-30 సుభోదయం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 మంచాకిని: సంస్కృత కార్యక్రమము [హైదరాబాద్ నుండి రిలే] 7-30 బాలమురళీ కృష్ణ మేళ రాగ కీర్తనలు 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాల వెల్లి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 జగ్గయ్యపేట ఖాసిం సాహెబ్ బృందం: కర్ణాటక బ్యాండు 1-00 రంగవల్లి [హైదరాబాదునుండి రిలే] 1-30 వారాయణవ్యాస్ [రి], 1-50 తె-వా, 2 00 లలిత సంగీతం [ఎ.రి], 2.20 బాలవినోదం [హైదరాబాద్ నుండి రిలే] 3-00 సుశీల అచ్యుతరామన్ [మద్రాస్ నుండి రిలే] 4-00 వాతావరణ సూచన, ప్రసారం సమాప్తి.

సా 6-00 స్థానిక ప్రకటనల 6-05 ప్రాంతీయవార్తలు 6 15 గ్రామస్థుల కార్యక్రమము 7 00 తె వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 శోతల ఉత్తరాలకుజవాబులు 7-40 లలిత సంగీతం: అప్పనపట్ల నరప్రసాద్ 8-00 శిష్టు శ్రీరామశాస్త్రి: వీణ 8 30 ఢిల్లీ వలె 8 45 గాత్ర సంగీతం [రి], 9-00 ఆం-వా. 9-15 లలిత సంగీతం: అప్పనపట్ల నరప్రసాద్ 9 30 ఆంధ్రదేశపు జానపద గేయాలు 9 50 విరామ సంగీతం [రి], 10-00 భక్తిరంజని 10-30 వాతావరణ సూచన, ప్రసా సమాప్తి.

నగర వార్తలు

సికింద్రాబాద్‌లో వినిమయదారు-వస్తువుల ఉత్పత్తిదార్ల సంఘం శ్రీ బి. ఎస్. మహదేవసింగ్ అధ్యక్షులుగా ఏర్పరచబడినది. ఈ సంఘం మిగతా కార్యవర్గం ఇలా కలదు:- జాల్ కిపన్ ఉపాధ్యక్షులు, అర్జున్ దేవ్ దేశాయి ప్రధాన కార్యదర్శి బి. శంకరయ్య సహాయ కార్యదర్శి చంద్రకాంత్ కోశాధికారి. కార్యవర్గ సభ్యులుగా మరో ఆరుగురు ఎన్నుకోబడినారు.

... ...

అకౌంట్స్ ప్రాంచి నేషనల్ మజ్దూర్ యూనియన్ తొలివార్షికోత్సవం ఈ మధ్య జరిగినది. వచ్చేసంవత్సరానికి ఆర్. ఎస్. జోషి చైర్మెన్‌గా ఎన్నికయినారు. మిగతా కార్యవర్గం: ఎన్. రంగయ్య సి. మల్లయ్య, ఎం. పి ఈశ్వరరావు. ఉపాధ్యక్షులు బి. వెంకట చలం కార్యదర్శి, విజయసింగ్ బి. ఏ. జి. ప్రసాద్, లలితా ప్రసాద్ సంయుక్త కార్యదర్శులు ఎమ్. కె. కేశవలాల్ కోశాధికారి. 25 సభ్యులు గల మేనేజింగ్ కమిటి గూడ ఎన్నికైనది.

... ...

సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని లక్ష్మీనగర్ అను హరిజనబస్తి అన్ని ఆధునిక సౌకర్యాలతో శీఘ్రగతిన అభివృద్ధిచెందుచున్నది. ఈమధ్య నేమూడు ఎకరాల స్థలం గ్రహించబడి ఈబస్తిలో 24 ఇండ్లు నిర్మింపబడినవి. ఇంకొక ప్లాటు గూడా ఇండ్ల నిర్మాణానికి ఇక్కడ గలదు- ఇందు ఒక దేవాలయం ఉన్నది. ఈమధ్య ఈబస్తి హరిజనులు సమావేశమై ఈ ప్లాటును హరిజనులకు ఇండ్లుకట్టుకొనేందుకుఅలాట్ చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోర్తూ ఒక తీర్మానం చేయబడినది.

... ...

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ డిప్యూటి సెక్రెటరీని హైవేస్ చీఫ్ ఇంజనీర్‌ను ఈశాఖ ఉద్యోగులు కడపు భత్యంలో మిగతా శాఖలవారికి చేసినట్లుగా రు. 6 హెచ్చింపును తమకు చేయవలసినదిగాకోరుతూ ఒకప్రతినిధి వర్గాన్ని వారి వద్దకు పంపుకున్నారు- ఈ ప్రతినిధివర్గంలో హైవేస్ ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి గలరు.

హోమియో వైద్యుల సభలు

విజయవాడ, జులై 8

విజయవాడ పట్టణ హోమియో వైద్యుల కాన్ఫరెన్సు ది 2-8-59వ తేదీ విజయవాడలో జరుగును. సెంట్రలు డిప్యూటి మినిష్టరు బి. ఎస్. మూర్తిగారు సభా ప్రారంభము చేయుటకు దయతో నంగీకరించిరి.

నాయుడుపేట ఒకటవ స్థాయి క్లాసు

హైదరాబాదు, జులై 10

నెల్లూరుజిల్లా నాయుడుపేట ఒకటవ స్థాయి క్లాసులో ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు ఈనెల 12వ తేదీన ఉదయం 9-30 గంటలకు కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డు చైర్‌మెన్ శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రారంభోత్సవం చేస్తుంది. ఈ కార్యక్రమానికి యానివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్‌మెన్ సి. డి. దేశముఖ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహాబోర్డుచైర్‌మెన్ శ్రీమతి ఎ.సి. కృష్ణారావు హాజరు కాగలరు.

భక్తిరంజని, 7.00 తె-వా, 7-15 మంచాకిని: సంస్కృత కార్యక్రమము [హైదరాబాద్ నుండి రిలే] 7-30 బాలమురళీ కృష్ణ మేళ రాగ కీర్తనలు 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాల వెల్లి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 జగ్గయ్యపేట ఖాసిం సాహెబ్ బృందం: కర్ణాటక బ్యాండు 1-00 రంగవల్లి [హైదరాబాదునుండి రిలే] 1-30 వారాయణవ్యాస్ [రి], 1-50 తె-వా, 2 00 లలిత సంగీతం [ఎ.రి], 2.20 బాలవినోదం [హైదరాబాద్ నుండి రిలే] 3-00 సుశీల అచ్యుతరామన్ [మద్రాస్ నుండి రిలే] 4-00 వాతావరణ సూచన, ప్రసారం సమాప్తి.

సా 6-00 స్థానిక ప్రకటనల 6-05 ప్రాంతీయవార్తలు 6 15 గ్రామస్థుల కార్యక్రమము 7 00 తె వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 శోతల ఉత్తరాలకుజవాబులు 7-40 లలిత సంగీతం: అప్పనపట్ల నరప్రసాద్ 8-00 శిష్టు శ్రీరామశాస్త్రి: వీణ 8 30 ఢిల్లీ వలె 8 45 గాత్ర సంగీతం [రి], 9-00 ఆం-వా. 9-15 లలిత సంగీతం: అప్పనపట్ల నరప్రసాద్ 9 30 ఆంధ్రదేశపు జానపద గేయాలు 9 50 విరామ సంగీతం [రి], 10-00 భక్తిరంజని 10-30 వాతావరణ సూచన, ప్రసా సమాప్తి.

కంపెనీల శాసనం నిర్వహణ

1958-59లో 1095 కొత్త కంపెనీలు

న్యూఢిల్లీ, జులై 10

1958-59లో కొత్తగా రిజిస్టరయిన కంపెనీలు 1095. 1957-58 లో రిజిస్టరయిన కంపెనీలు 961. 1956-57లో రిజిస్టరయినకంపెనీలు 848. కొత్తగా రిజిస్టరయిన కంపెనీల అధికారం పొందిన మూలధనంమొత్తం 1958-59లో రు. 284 కోట్లు, 1957-58 లో రు. 103 కోట్లు; 1956-57 లో రు. 211 కోట్లు.

గత రెండు సంవత్సరాలలోనూ కొత్తగా రిజిస్టరయిన కంపెనీల సంఖ్యను బట్టి కంపెనీల శాసనం అమలులోకి వచ్చిన తొలి సంవత్సరంలో కన్పించిన మందకొడితనం తాత్కాలికమేనని తేలింది. కొత్త శాసనంలోని కొన్ని నిబంధనలు ఆచాంఛనీయమైనవనీ, పెంపుదల అవకాశాలను పరిమితం చేస్తున్నాయనీ కొత్త కంపెనీలు ఎక్కువగారావని ప్రజలలో కలిగిన అపోహలు నిరాధారమైనవని కూడా తేలింది.

పబ్లిక్ కంపెనీలు, ప్రయివేటుకంపెనీలు: రిజిస్టరయిన పబ్లిక్ కంపెనీల సంఖ్య 1958 59లో 58, 1957-58 లో 65, 1956 57లో 84. వాటి అధికారం పొందిన మూలధనంమొత్తం 1958-59 లో రు. 59 కోట్లు, 1957-58 లో రు. 53 కోట్లు, 1956 57లో రు. 54 కోట్లు

రాష్ట్రంవారీ వివరాలు: 1958-59లో కొత్తగా రిజిస్టరయిన 1095 కంపెనీలు రాష్ట్రాల వారీ యీవిధంగా వున్నాయి: పశ్చిమ బెంగాల్, 364. బొంబాయి రాష్ట్రం 240. ఢిల్లీ యూనియను ప్రాంతం 130. మద్రాస్ రాష్ట్రం 113. 1956-57 నుంచి కొత్తగా రిజిస్టరయిన కంపెనీల సంఖ్య పైనాలుగు ప్రాంతాలలోనూ క్రమంగా పెరుగుతున్నది.

సమీక్షా సంవత్సరంలోరిజిస్టరయిన కంపెనీలలో 502 ఆహార వస్తువులు, ఖనిజాలు, రసాయనికాలు, పారిశ్రామిక సరుకుల ఉత్పత్తికి సంబంధించినవి. ఈకంపెనీల అధికారం పొందిన మూలధనం మొత్తం రు. 168 కోట్లు. వర్తకం, ఖజానా విషయాలకు సంబంధించిన కొత్త కంపెనీల సంఖ్య 302. వాటి అధికారం పొందిన మూల ధనం మొత్తం రు 37 కోట్లు.

ఒకకోటి రూపాయలకుపైగా అధికారం పొందిన మూలధనంగల కొత్త కంపెనీల సంఖ్య 1958-59లో 22. 1957-58లో 28, 1956-57లో 28

ఇందులో మూడు ప్రభుత్వ కంపెనీలు, ఐదు ప్రయివేటు కంపెనీల అధికారం పొందిన మూలధనం మొత్తం రు 210 కోట్లు. ఈ మొత్తం ఆనంవత్సరంలో రిజిస్టరయిన 1095 కంపెనీలు అధికారం పొందిన మూలధనం మొత్తంలో నూటికి 74 వంతులు.

శ్రీనగర్ వైద్యకళాశాల

ప్రిన్సిపాల్‌గా నియమితులైన డాక్టర్ జి. వి. ఎస్. మూర్తికి వీడ్కోలు

విశాఖపట్టణం, జులై 10

విశాఖపట్టణం మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. వి. ఎస్. మూర్తి కాశ్మీర్ రాష్ట్ర రాజధాని శ్రీనగర్‌లోని నూతన వైద్యకళాశాల ప్రిన్సిపాలుగానియమింపబడిన సందర్భంగా స్థానిక రైల్వేస్టేషన్‌లో ఈనెల 7వ తేదీన ఘనమైన వీడ్కోలు ఇవ్వబడినది. ప్రభుత్వ ఉన్నతాధికారులు వాల్టేరు జి. ఐ. డి. సి. బి. పాటిల్, విశాఖపట్టణంకలక్టర్ ఐ. జె. నాయుడు, హైదరాబాదు రేంజి డి. ఇ. జి. సి. ఆర్. అయ్యంగార్ విశాఖపట్టణం పోలీసు సూపరింటెండెంట్ ధనరాజ్ నాయుడు డాక్టరుమూర్తికి వీడ్కోలు ఇచ్చారు.

కామేపల్లిలో 10వ తరగతి ప్రారంభం

కామేపల్లి, జులై 10

ఇల్లెందు తాలూకా కామేపల్లి గ్రామ పరిషత్తోన్నత పాఠశాలలో యీ సంవత్సరము 10వ క్లాసు ఆరంభించబడినది.

గ్రామపంచాయత్ అధ్యక్షులు, డి. సి. సి. మెంబరు శ్రీ సుగ్గలసత్యనారాయణగారిచే క్లాసుకు ప్రారంభోత్సవం చేయబడినది. తరువాత స్థానిక కాంగ్రెసు కార్యకర్త శ్రీ దివ్వెలకన్నయ్యగారి అధ్యక్షతన సమావేశము ఏర్పాటు చేయబడినది. సభలో స్థానిక ప్రముఖులు శ్రీయర్రాపానకాలరావు శ్రీ బండి రామదాసు, జి. నారాయణస్వామి మొదలగువారు పాఠశాలాభివృద్ధిని గురించి మాట్లాడుతూ విద్యాశాఖవారిని అభినందించిరి. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ నరసింహరాజుగారి వందన సమర్పణతోసభ ముగించబడినది. సభానంతరం విద్యార్థి సంఘక సంఘంవారిచే అల్పాహారవిందు ఏర్పాటు చేయబడినది.

"ప్రయివేటు గ్రంథాలయాలపై ప్రభుత్వం చిన్నచూపు"

శ్రీ వెంకట రమణయ్యగారి ఉద్ఘాటన

కాంగ్రెంగి, జులై 10

"నిస్వార్థులై దేశ సేవాశక్తిలో పులువురు యువకులు గ్రామాలలో గ్రంథాలయాలు స్థాపించి విజ్ఞాన వ్యాప్తికై కృషిచేస్తున్నారు. వీటిని ప్రభుత్వం యెంత మాత్రం గుర్తించక, గ్రాంట్లనివ్వక, యీ యువశక్తిని నిర్లక్ష్యంచేస్తూయున్నారు" అని ఇటీవల చీపురుపల్లిలో జరిగిన శ్రీకాకుళంజిల్లా చతుర్థ గ్రంథాలయ మహాసభలలో గ్రంథాలయోద్ధారక శ్రీ అయ్యంకి వెంకట రమణయ్యగారు ఉద్ఘాటించారు. వారింకా యిలా అన్నారు. "ప్రభుత్వం యేర్పరచిన గ్రంథాలయ చట్టం ప్రకారం స్థానిక గ్రంథాలయసంస్థలు యేర్పడినాయి. జిల్లా కేంద్రంలోను తాలూకా కేంద్రాలలోను ప్రభుత్వం గ్రంథాలయాలు యేర్పాటుచేస్తున్నది. వాటి విషయంలో ఖర్చెక్కువ ఫలితం తక్కువగావుంది. యిగాక స్థానిక ఔత్సాహిక కార్యకర్తలు కొంతమందికలిసి స్థాపించిన ప్రయివేటు గ్రంథాలయాలు, మున్సిపాలిటీ పంచాయతీలచే యేర్పాటు చేయబడిన గ్రంథాలయాలుకూడ వున్నాయి. ఔత్సాహిక కార్యకర్తల్లో ఆవేదనవున్నది గనుక తక్కువ ధనవ్యయంతో హెచ్చుసేవ చెయ్యగలుగుతారు. అయితే ప్రభుత్వం వీరికి గ్రాంట్లుయివ్వదు. ఒకవేళ యిచ్చినా యీమార్పు రెండవవారంలోనో, మూడవ వారంలోనోయిచ్చి వినియోగించుకోకపోతే రద్దుచేస్తారు. ఈ చిక్కులన్నింటికీ కారణం గ్రంథాలయచట్టం గ్రంథాలయోద్యమ పర్యవసానంగా రాలేదు. ఇతర దేశాల్లో గ్రంథాలయ చట్టం వున్నది గనుక మనకుకూడ ఒక శాసనం వుండాలని చేసిన శాసనం కనుక గ్రంథాలయ చట్టం వెంటనే సంస్కరించబడాలి" శ్రీ వెంకట రమణయ్యగారు అధ్యక్షత వహించారు.

సభను ప్రారంభిస్తూ విజయనగరం కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వసంతరావు వేంకటరావుగారిలా అన్నారు "ఆధునిక విజ్ఞానావధుల్ని గ్రామగ్రామాన తీసుకొనివెళ్ళి ప్రజల్లో చైతన్యం కలిగించాలి" అన్నారు. ఇంకా వారు తమ ఉపన్యాసంలోఆధునికవిజ్ఞానంలో బయల్దేరిన నూతన సిద్ధాంతాలను వివులీకరించారు. ఇకముందు దేశ భవిష్యత్తు గ్రంథాలయాలుచేసే విజ్ఞాన వ్యాప్తిమీదనే ఆధారపడి వున్నదన్నారు.

విశాఖ రచయితలసంఘ కార్యదర్శి శ్రీ మండా సూర్యనారాయణగారు రచయితలకు గ్రంథాలయాలకు గల బాంధవ్యాన్నిగూర్చి ప్రసంగించారు. శ్రీ బి. శ్రీనివాసాచారి (తెలుగు భాషాసమితి-వాల్తేరు) ప్రసంగిస్తూ ప్రెంచి అకాడమీ పద్ధతిలో మన దేశంలో యెకాడమీ బయలుదేరి ఉన్నత సాహిత్య విలువల్నిస్థాపించాలని కోరారు.

శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య చిత్తూరు, వి. నాగయ్య, చెరుకువాడ వెంకట నరసింహం, ఉయ్యూరు కుమారరాజా, ఎమ్.ఆర్ అప్పారావు, వెలగా వెంకటప్పయ్య, డా॥ శ్రీరామమూర్తి మున్నగువక్తృముఖులు పంపిన సందేశాలను శ్రీ వి పార్వతీశంగారు చదివారు.

తర్వాత "విజయవాణి" పత్రికా సంపాదకులు శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు "శ్రీకాకుళం జిల్లాలో గ్రంథాలయ కార్యకర్తలను సమీకరించి కృషిచేస్తున్నందుకు ఆజిల్లాసంఘ కార్యదర్శి శ్రీ వి. పార్వతీశంగారిని అభినందిస్తూ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సేవకసంఘం తరపున సత్కరిస్తున్నా"మని "సరస్వతీ పామాజ్యమ్" అనే పుస్తకాన్ని శ్రీ పార్వతీశంగారికి బహూకరించారు. శ్రీ పార్వతీశంగారు సముచితరీతిని సమాధానమిచ్చారు. అధ్యక్షులు శ్రీ పార్వతీశంగారిని ఆశీర్వదిస్తూ ప్రసంగించారు.

శ్రీ పాతూరి వాగభూషణంగారు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కృషిని సమీక్షిస్తూ ప్రజలు యితోధికంగా విరాళాలిచ్చి ప్రోత్సహించాలని కోరారు. తరువాత శ్రీకాకుళం జిల్లా ప్లానింగు శాఖవారు "భారతీయ జానపద నృత్యాలు" అనే చలన చిత్రాన్ని ప్రదర్శించారు.

బేబీ రాజేశ్వరి, లక్ష్మి (విజయనగరం) నృత్య ప్రదర్శన చేశారు. హైస్కూలు విద్యార్థులు "మంచిరోజులు" అనే బుర్రకథను ప్రదర్శించారు.

జిల్లాగ్రంథాలయ సంఘకార్యదర్శి శ్రీ వి. పార్వతీశంగారు వందన సమర్పణచేశారు.

వరంగల్ వార్తలు

శబ్దానుశాసన ఆంధ్రభాషా నిలయం

వరంగల్లు, జులై 10

శ్రీ శబ్దానుశాసన ఆంధ్ర భాషా నిలయ కార్యవర్గ సమావేశం ఈమధ్య శ్రీ పల్లా రామకోటార్య అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో 'హిందూ' పత్రిక సంపాదకులు కస్తూరి శ్రీనివాసన్, ప్రముఖ న్యాయవాదులు దైతా గోపాలంగార్ల మరణం పట్ల సంతాపాన్ని వెలిబుచ్చారు ఇంతవరకూ లైబ్రేరియన్‌గా వుంటూ రాజీనామా యిచ్చిన కృష్ణమూర్తి గారి రాజీనామాను అంగీకరించారు.

వరంగల్ జిల్లా పి.ఎస్.పి

వరంగల్ జిల్లా పి యస్.పి క్రియాశీల సభ్యులు శ్రీ మాటూరి నర్సింహారావు అధ్యక్షతన సమావేశమై కొత్తగా అవతరించిన సోషలిస్టు డెమాక్రటిక్ పార్టీలో విలీనంకావటానికి చేసిన తీర్మానాన్ని ఆమోదించారు.

పి.యస్.పి. సభ్యులందరూ యస్.డి.పి. లో చేరుటకు నిర్ణయించినారు- కాబట్టి ప్రస్తుతం వరంగల్ జిల్లాలో పి.యస్.పి అనేది వేరే లేకుండాపోయింది.

గుమాస్తాలకు బోనసు, ప్రొవిడెంట్ ఫండ్ సౌకర్యాలు

వర్తకగుమాస్తాలకు ఒకనెలబోనసు, ప్రొవిడెంట్ ఫండు, గ్రాట్యూటి వగైరాలు ఇప్పించేపర్యాటు ప్రభుత్వ దృష్టిలో ఉన్నట్లు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య తమతో చెప్పినట్లు స్థానిక గుమాస్తాల సంఘ కార్యదర్శి శ్రీ అరుసం కొమురయ్య ప్రకటిస్తున్నారు. 2500 మంది గుమాస్తాలుంటున్న ఈనగరంలో చట్టాన్ని సరిగ్గా అమలు చేయించేడానికి తగినంత మంది ఇన్‌స్పెక్టర్లు లేరని చెప్పగా మంత్రి ముగ్గురు ఇన స్పెక్టర్లను నియమిస్తామని చెప్పారట.

మంచినీటి సరఫరా

గతసంవత్సరం నుండి రైల్వేరోడ్డులోని దక్షిణ ప్రాంత ప్రజలకు సరిగా నీటిసరఫరా కావటంలేదని ఎన్నిసార్లు చైర్మన్‌గారితో మొర పెట్టుకున్నా తగినచర్య తీసుకోలేదని ఈ వార్డు ప్రజలు తెల్పుకున్నారు.

గోవిందరాజుల గుట్ట మండి వచ్చిన గొట్టాలు రాజావిలాస్ వద్ద నాలుగు భాగాలుగా విడిపడి మూడించుల పైపులతో రెండుప్రక్కలాఅటు రైల్వే స్టేషన్ వరకు, ఇటు చౌరస్తా వరకు వేయబడినవి. కాని దక్షిణ ప్రాంత ప్రజలకు పూర్తిగా నీటి సరఫరా కావటంలేదు-కాగా ఘూమట్టానికి గజం లోతు గుంటలు తవ్వుకొని నల్లాలను ఆ గుంటలలోకి వదిలినా నీరు లభ్యం కావటంలేదు- ఈ ప్రాంతంలో నివసిస్తున్న వారందరూ సమష్టిగా ఒక మహజర్‌ను మంత్రి సంజీవయ్యకు కలెక్టరుకు ఇంజనీయర్‌కు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారికి తమతమ బాధల తెలుపుతూ అందచేసుకున్నారు.

ఉస్మానియా జనరల్ ఆస్పత్రి వార్డన్ సర్జన్ల సంఘం

హైదరాబాద్, జులై 10

ఉస్మానియా జనరల్ ఆస్పత్రి వార్డన్ సర్జన్ల అసోసియేషన్‌కు ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ మేజర్ కె ఎన్ రావుగారు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎమ్.బహద్దుర్ ఖాన్ అధ్యక్షత వహించారు.

ఉస్మానియా ఆస్పత్రి ఆఫీసర్ ఇన్‌ఛార్జి డాక్టర్ బంకట్ చంద్రగూడా ప్రసంగించారు.

లఘు పరిశ్రమల వారు

మీ ఫ్యాక్టరీ పేరు రిజిస్టరు చేయించుకోండి

మీ పేరు రిజిస్టరు చేయించుకొని ప్రభుత్వం నుండి సాంకేతిక, విక్రయ, ఆర్థిక మొ॥ సహాయాలు పొందండి. శాస్త్రీయపద్ధతులలో మీ ఫ్యాక్టరీని అభివృద్ధిచేసుకోండి.

మీకు సహాయం చేసే వారు

సాంకేతిక సహాయానికి — లఘుపరిశ్రమల సేవా సంస్థలు (న్యూఢిల్లీ, కలకత్తా, మద్రాసు, బొంబాయి, లూథియానా, కాన్పూరు, గౌహతి, పాట్నా, కటక్, ఇంధోరు, తిరువనంతపురం, బెంగుళూరు, హైదరాబాదు, జయపూరు శ్రీనగర్)

విక్రయ సదుపాయాలకు — జాతీయ లఘుపరిశ్రమల వ్యవస్థ (న్యూఢిల్లీ, బొంబాయి, మద్రాసు, కలకత్తా)

ఆర్థిక మొ॥ సహాయానికి — రాష్ట్రాలలోని పరిశ్రమలశాఖ డైరెక్టర్లు

రిజిస్ట్రేషను ఫారములకు ఈ క్రింది వారికి వ్రాయండి.

పరిశ్రమల శాఖ డైరెక్టరు

లేక మీ రాష్ట్రంలోని జిల్లా పరిశ్రమల ఆఫీసర్లు.

DA-59/51

అమ్మకమునకు

శ్రీ భవానీ భట్టాచార్యచే ఇంగ్లీషులో వ్రాయబడిన "సోమెనీహంగర్సు" అను నవల ననుసరించి తెలుగులో వ్రాయబడిన "ఆకలి" యను నవల కొలది ప్రతులు మాత్రమేయున్నవి. మంచి డిస్కౌంటు యివ్వబడును.

మేనేజరు

గోలకొండ పత్రిక.

ప్రకటనదారులకు

పగలు 2 గంటల తరువాత మాకు చేరు ప్రకటనలు మరునాటి పత్రికలో వచ్చు బాధ్యత వహించజాలము.

మేనేజరు

గోలకొండ పత్రిక.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	రు. 14/-
మూడు నెలలకు	రు. 7/-
ఒక పత్రిక వెల	7 నయా పైసలు

మూడు నెలలకు తక్కువ కాలమునకు చందాతీసికొనబడదు.

మేనేజరు

గోలకొండ పత్రిక.

4 వ సంయుక్త వారము

అద్భుత సాహసకృత్యములతో నిండిన చిత్రము.

శాంతినికేతన్ ఫిలిమ్స్

'సి. ఐ. డి. గర్ల్'

తా॥ గీతాబాలి, జాలరాజ్ సహాని, కన్హయలాల్, పతంజల్, కుముద్ త్రిపాఠి, హెలెన్.

అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల. (Trupix)

అద్భుతమయిన 8 వ సంయుక్త వారము

నవశక్తి ఫిలిమ్స్ వారి

మాయింటి మహాలక్ష్మి

తా॥ జమున, గుమ్మడి, గిరిజ, రమణారెడ్డి, హారనాథ్.

సాగర్ హైదరాబాద్. & చిత్రా సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-15, 6-15 మరియు 9-30-

మరియు సూర్యకాంతి - వరంగల్

నవయుగ రిలీజ్.

(Nima)

నేటి రాత్రి — నేటి రాత్రి

ఈ చిత్రములోని ముఖ్యమైన పాటలు:

"ప్యార్ జగానేవాలా నింద్ చురానేవాలా" (నంద)
"పట్టా నోట్ కరో" (జానీవాకర్)
"ఇక్కా కా ఖూన్ చఢా" (జానీ & షమ్మి)
మీరు ఇరివరలో చూడని మైపులకరించు హెలన్ నృత్యాలు.

నిషాత్ ఫిలిమ్స్

జరబచ్‌కే

తా॥ నందా, జానీవాకర్, సురేష్, టానీవాకర్, ఎన్. ఎ. అన్సారీ, షమ్మి, అన్వర్, హెలెన్.

దర్శకత్వం: ఎన్. ఎ. అన్సారి. సంగీతం: నౌషాద్.

దీపక్ మహల్ హైదరాబాద్. & ప్యారడైజ్ (పర్‌కండిషన్డు) సికింద్రాబాద్

శని, ఆదివారములు: 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

ఆకర్షణ:

"తాజ్‌మహల్" :ప్యారడైజ్‌లో తాజ్‌మహల్ చరిత్ర యొక్క రెండు గేవాకలర్ రీల్స్ చూపబడును.

(NIMA) శ్రీ బాలాజీ పిక్చర్సు విడుదల.

ప్రకటన

ఆంధ్ర ప్రదేశ్ - తెలంగాణా ప్రాంతంలోని పరిశ్రమల ఎక్స్‌టెన్షన్ అధికార్ల నియామకం-దరఖాస్తులకై పిలుపు

ఆంధ్ర ప్రదేశ్‌లోని తెలంగాణ ప్రాంతంలో పరిశ్రమల ఎక్స్‌టెన్షన్ అధికార్ల పదవులలో (పదవుల సంఖ్య 25) అభ్యర్థులను నియమించుటకై 15 సంవత్సరాలకు తగ్గకుండా తెలంగాణ జిల్లాలలో నివసించు వారివద్ద నుండి 1959 ఆగస్టు 10 వ తేదీవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రస్తుతానికి యీ నియామకములు తాత్కాలిక పద్ధతిపై జరుగును.

గమనిక:-

దేశానికి స్వాతంత్ర్యం సాధించిన జాతీయోద్యమములో పాల్గొన్న రాజకీయబాధితులుకూడా తమకు నిర్ణీత అర్హతలన్నీ పూర్తిగా లేకపోయినా దరఖాస్తు చేయవచ్చును

అర్హతలు:-

దిగువ పేర్కొన్న అర్హతలలో యేదో ఒకటి వుండాలి.

ఎ. ఇంజనీరింగ్‌లో డిప్లొమా. బి. సైన్సులో పట్టభద్రత.

సి. కామర్సులో పట్టభద్రత.

పైన పేర్కొన్న కనీసార్హతకలిగి బేసిక్ విద్యాశిక్షణపొందిన అభ్యర్థులకు ప్రాధాన్య మివ్వబడును.

గమనిక:-

ఇతర విషయాలవలన యీ పదవికి తగినవారని భావించినట్లయితే విద్యాయోగ్యతలు రాజకీయబాధితులకు సడలించవచ్చు.

వయస్సు:-

1-7-1959 నాటికి 20 సంవత్సరములు వచ్చివుండాలి. 25 సంవత్సరాలు దాటకూడదు. 15 సంవత్సరాలకు తగ్గకుండా తెలంగాణా ప్రాంతములో నివసిస్తున్న అభ్యర్థులకు వయస్సు విషయంలో 5 సంవత్సరముల పరిమితి సడలింపబడును. వెనుకబడిన తరగతులు, షెడ్యూలు కులాలు, షెడ్యూలు తరగతులకుచెందిన అభ్యర్థులకు ఇంకా మరొక 5సంవత్సరాలు కూడా వయః పరిమితి నిబంధనలో సడలించబడును.

గమనిక:-

ఇతర విషయాలవలన యీ పదవికి తగినవారని భావించినట్లయితే, రాజకీయ బాధితులకు వయఃపరిమితి 45 సంవత్సరములవరకు సడలింపబడుతుంది.

పైన పేర్కొన్న సౌకర్యాలుపొందే సందర్భంలో "రాజకీయ బాధితుడు" అనగా ది. 11-8-59 గల ప్లానింగ్ శాఖ జి ఒ. నెం. 598 రులో సూచించబడినట్లు భారత స్వాతంత్ర్యోద్యమంలో జైలుకు వెళ్ళినవారు, వారి కుటుంబములోనివారు అని అర్థం.

షరతులు, నిబంధనలు:-

1. ప్రభుత్వం నిర్ణయించిన కేంద్రములో, అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరుకావలెను.

2. ఎన్నికైన అభ్యర్థులు 4 నెలలపాటు లఘు పరిశ్రమలలో యేదైనా ఒక ప్రాంతీయ లఘు పరిశ్రమల సేవాసంస్థలో శిక్షణపొందాలి. మరొక 8 నెలలపాటు, కేంద్ర ప్రభుత్వము ఎన్నికచేసిన ఖాదీ గ్రామోద్యోగ మహావిద్యాలయాలలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమలలోకూడా శిక్షణ పొందాలి.

3. ఎన్నికైన అభ్యర్థులు కనీసం 8 నెలలపాటు బ్లాకులలో ప్రత్యేక శిక్షణ ఫీల్డు ట్రైనింగ్ పొందుటకు పంపబడుతారు. ఈ శిక్షణ పూర్తి అయిన అనంతరం ఒక సంవత్సరంపాటు సమీకృత శిక్షణ పథకంక్రింద శిక్షణ పొందుటకు పంపబడుతారు. బ్లాకులలో ఫీల్డు ట్రైనింగ్ పొందు సమయములోనూ ఒక సంవత్సరం సమీకృత శిక్షణపొందు కాలంలోనూ అలవెన్సు లేమీ లేకుండా ఒక్కొక్కరికి నెలకు రు. 100 లు స్టయిఫండు యివ్వబడుతుంది. శిక్షణ విజయవంతంగా పూర్తిచేసిన అనంతరం ప్రొబేషన్ వారు బ్లాకులలో రు. 120-5-150-7½-210-10-250 స్కేలులో ఖాళీలు యేర్పడినప్పుడు ఎక్స్‌టెన్షన్ అధికార్లుగా నియమించబడుతారు.

4. ఎన్నికైన అభ్యర్థులు శిక్షణ జయప్రదంగా ముగిసిన తర్వాత కనీసం 8 సంవత్సరాల కాలం ప్రభుత్వోద్యోగంలో వుంటామని బాండు వ్రాసియివ్వాలి. బాండులోని యితర నిబంధనలకుకూడా కట్టుబడి వుండాలి.

5. దరఖాస్తులను అభ్యర్థులు స్వదస్తూరితో పూర్తిచేయాలి. దిగువ పేర్కొన్న నిర్ణీత ఫారములో పూర్తి వివరాలు యివ్వాలి.

ఫారము

1. పూర్తి పేరు.
2. తండ్రి లేక సంరక్షకుని పేరు.
3. ప్రస్తుత చిరునామా.
4. శాశ్వత చిరునామా.
5. వయస్సు, జననతేదీ, జనన స్థలం, వీటికిఋజువుగా సర్టిఫికెట్‌తో సహా.

తెలంగాణలో 15 సంవత్సరములు స్థిరనివాసం గలిగినట్లు ఆయా జిల్లాల కలక్టర్లచే యివ్వబడిన ముల్కీ సర్టిఫికెట్లు జతపరచవలెను.

6. అభ్యర్థి వెనుకబడిన తరగతివాడా, షెడ్యూల్డుకులమా, షెడ్యూల్డు జాతివాడా, రాజకీయ బాధితుడా.

అర్హుడైన అధికారి యిచ్చిన సర్టిఫికెట్ యొక్క ధృవపరచబడిన నకలు జతపరచవలెను.

7. విద్యాయోగ్యతలు, చదివిన పాఠశాలలు, కళాశాలలు, సంవత్సరాలవివరాలతో.

పాఠశాల, లేక కళాశాలపేరు- పూర్తి చిరునామా.	చేరిన తేదీ.	వదిలిన తేదీ.	ఉత్తీర్ణతపొందిన పరీక్షలు- ప్రధాన విషయముతో సహా.	డివిజన్

8. గత 5 సంవత్సరాలకాలంలో ఒక సంవత్సరంకంటే యెక్కువ కాలం అభ్యర్థి నివసించిన స్థలం, చిరునామా.

నుండి	వరకు	నివసించిన స్థలం పూర్తి చిరునామా.

9. లోగడ యేదైనా ఉద్యోగం చేసివుంటే వివరాలు.

పదవి పేరు లేక చేసినపనుల వివరం.	కాల పరిమితి నుండి	వరకు	ఆఫీసు లేక సంస్థ లేక ఫారంయొక్క పూర్తి చిరునామా.

10. ఖాదీ గ్రామీణ, లఘు పరిశ్రమల రంగములోగల అనుభవం వుంటే.
11. రాజకీయ బాధితుడు జాతీయోద్యమంలో పాల్గొన్న ఫలితంగా జైలుకు వెళ్ళిన వివరాలు, తగు రుజువుతో.
12. అభ్యర్థి రాజకీయ బాధితుని కుటుంబ సభ్యుడైనఎడల అతనితో తనకుగల సంబంధం, యే పరిస్థితులలో తానీ సౌకర్యమును కోరుచున్నాడో వాటి వివరము, తగు రుజువుతో.
13. ది.....గల నెం. .....చలానా జతపరచబడింది.

"పరిశ్రమలు, సప్లయిలు— ఎ. పరిశ్రమలు" అనే పద్దు క్రింద రు. 10 లు ఫీజు ప్రభుత్వ ట్రెజరీలో గాని స్టేట్ బ్యాంక్‌లో గాని మనియార్డరుద్వారా— జమకట్టవలెను. అందుకు నిదర్శనంగా చలానాను దరఖాస్తుకు జతపరచవలెను. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, వెనుకబడిన తరగతులకు చెందినట్లు చెప్పుకునే ప్రతి అభ్యర్థి ఆ విషయమును దరఖాస్తులో స్పష్టంగా ఉదహరించవలెను. అట్టివారు ఫీజు చెల్లించ నవసరంలేదు ప్రభుత్వ సహాయ కార్యదర్శి, ప్లానింగ్ అభివృద్ధిశాఖ, హైద్రాబాద్-4 అనే చిరునామాకు దరఖాస్తు పంపవలెను. దరఖాస్తులను "పరిశ్రమల ఎక్స్‌టెన్షన్ అధికారి పదవికి దరఖాస్తు" అని పైన వ్రాసిన కవరులో పెట్టితిరుగురసీదుతో రిజిస్టరుచేసి 10-8-59 తేదీలోగా సదరు అధికారికి అందునట్లు పంపవలెను

పైన 5 వ పేరాలో 5 నుండి 7, 9 నుండి 12 వరకుగల కాలములలోగల విషయాలకు రుజువుగాగల సర్టిఫికెట్ల నకళ్ళు గజిటెడ్ అధికారిచే ధృవీకరింపజేసి జతపరచవలెను.

పైన పేర్కొన్న నిబంధనలను పాటించని దరఖాస్తులు పూర్తిగా నిరాకరింపబడును.

ల్యాండు రికార్డు నక్షాలు

అన్ని తాలూకా కేంద్రాలలో పొందే ఏర్పాటు

(మా. వి)

ఖమ్మం, జులై 10

తెలంగాణా ప్రాంతీయ ల్యాండ్ రికార్డు అసిస్టెంటు డైరెక్టరు శ్రీ మజహర్ హుసేన్ గారు ఖమ్మం ప్రాంతంలో మూడు రోజులపాటు పర్యటించారు. ఈసందర్భంలో ఖమ్మంల్యాండ్ రికార్డు కార్యాలయాన్ని పరిశీలించారు స్థానిక పత్రికా ప్రతినిధులు వీరిని కలువగా ఇలా తెలిపారు:

ప్రస్తుతం అన్ని తాలూకా కేంద్రాల్లో ల్యాండ్ రికార్డు నక్షాలనుపొందే అవకాశాలు కల్పించబడినవి. ఇంతకు ముందు వీటికి సంబంధించిన అన్ని వివరాలు అవకాశాలు జిల్లా కేంద్రంలో మాత్రమేఉండేవి. ప్రజలు తమ పనులను పూర్తిచేసుకోవడానికి ఆర్థికంగా యెన్నో ఇబ్బందులకు గురిఅవడమే కాక రోజుల తరబడి పనులు వదులుకొని పడివుండాల్సి వచ్చేది. ప్రస్తుతం జరిగిన సౌకర్యంవల్ల ఇలాంటి ఇబ్బందులు ఎంతమాత్రం కలగడానికి వీలు లేదు. ప్రతి తాలూకా కేంద్రంలో యం-సి ఇన్స్‌పెక్టరునుకూడా నియమించడం జరిగింది. భూమి కొలతల విషయంలో ఇప్పుడు యే మాత్రం ఆలస్యం ఇబ్బంది కలగదు.

గ్రామోద్యోగులకు తరిఫీదునిచ్చే కేంద్రాలుకూడా ఏర్పాటు చేయబడుతున్నవి. తహశీల్దార్‌లతో ఇంకా తీసుకొనవలసిన జాగ్రత్తలను గురించి చర్చిస్తున్నాము.

ల్యాండురికార్డు కొలతలపని సాంకేతికవిజ్ఞానానికి సంబంధించింది. పూర్వం భూమి కొలతలు చాలా ఇబ్బందిగా భారంగా వుండేవి. 20 సంవత్సరాల క్రితం 18 మైళ్ళ దూరాన్ని సర్వే చేయడానికి 20 రోజులు కాలినడకన ప్రయాణం చేయవలసి వచ్చింది.

శ్రీ హుసేన్ గారు అప్పటికొండ నివాసుల వ్యవసాయ విధానం కోయల్ను గురించిన అనుభవాలు వివరించారు.

ప్రభుత్వంవారు శ్రద్ధతీసుకొనడంతో ఈ అడవుల్లో యెన్నో మార్పులు వచ్చాయి. కొండప్రాంతాల జీవనంలో సౌకర్యాలు ఏర్పడ్డాయి. ప్రయాణ సౌకర్యాలు సులభమైనాయి.

ఇప్పుడేర్పాటు చేయబడ్డ యం-సి ఇన్స్‌పెక్టర్లకు ప్రతినెలా కార్యక్రమం ఇవ్వబడుతుంది. ఇందువల్ల రైతులకు చాలా సౌకర్యం ఏర్పడగలదని వివరించారు.

విలేఖరులగోష్ఠిలో ల్యాండురికార్డు కలక్టర్ శ్రీ అబ్దుల్ జబ్బార్‌కూడా ఉన్నారు.

ఖమ్మం జిల్లాబోర్డు సమావేశం

(మా. వి)

ఖమ్మంజిల్లా, జులై 10

ఈమధ్య జరిగిన జిల్లాబోర్డు సమావేశంలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన కొన్ని ముఖ్య విషయాలుచర్చకు వచ్చాయి. ఆ సందర్భంలో మధిర తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దుగ్గినేని వెంకయ్యగారి అధ్వర్యంలో ఒక రాయబారవర్గం జిల్లా కలెక్టరు శ్రీ సయ్యద్ హాషుమ్‌అలీగారిని కలుసుకొని తాలూకాలోని డెవలప్‌మెంట్సు విషయాలను సత్వర చర్యలనుగురించి వివరంగా సుమారు 2 గంటలసేపు మాట్లాడారు. పనులు సాధ్యమైనంత త్వరలో అయ్యేటట్లుగా చూడగలమని హామీ యిచ్చారు.

ఈ రాయబార వర్గంలో మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరాంజనేయశాస్త్రి, తాలూకా కాంగ్రెస్ పక్షులు శ్రీ వంకాయల పాటి వెంకయ్య ఇంకా తదితరులున్నారు.

సిద్దిపేట కేంద్ర ప్రాథమిక పాఠశాల

సిద్దిపేట, జులై 10

శ్రీ వి-వి- రాజేశ్వరరావు ఎం-ఎల్-ఏ-గారి అధ్యక్షతలో శ్రీ శామ్‌సన్ రామకృష్ణయ్య డి.ఇ-ఓ-మెదకు జిల్లాగారు ఎనమిదవ తరగతిని ప్రారంభించిరి-సభలో కమిటీఅధ్యక్షులు, శ్రీ ఉప్పల విశ్వనాథం వకీలు, మరియు శ్రీ వెంకటరామయ్య మొదలగు సభ్యులుపన్నసించుచు మాధ్యమికతరగతుల నియామకసందర్భములో మా అభిప్రాయానుసారముగా సిద్దిపేట నివాసులైన కొందరు పాఠశాలాపాధ్యాయులు చేసిన కృషిని ప్రశంసించిరి-దాదాపు పదమూడు సంవత్సరములతర్వాత ఈ పాఠశాల సంపూర్ణ మాధ్యమికస్థాయినిపొందినదని ప్రధానోపాధ్యాయులు నుడివిరి- శ్రీ డి-ఇ-ఓ-గారు తమ సంతోషోపన్యాసంలో పాఠశాల ఇకముందున్నత పాఠశాల స్థాయికొచ్చునని దృఢ విశ్వాసమును వెల్లడించిరి-అధ్యక్షులు తమఅధ్యక్షోపన్యాసములో విద్యా ప్రచార వివిధాంశములనువివరించుచు ఉపాధ్యాయుల తల్లిదండ్రుల బాధ్యతలను గూడ తెలిపిరి— సమావేశములో పలువురు పాల్గొనిరి-

శాయంపేటలో వస్త్రోత్పత్తి శాఖ

పెద్దకోడెపాక, జులై 10

3-7-1959 రోజు శాయంపేట గ్రామములో పెద్దకోడెపాక చేనేత సహకారసంఘ పక్షమునుండి దూర ప్రాంతములో యుండబడు గ్రామాల పారిశ్రామికుల సౌలభ్యమునకై వస్త్రోత్పత్తిశాఖ నెలకొల్పబడినది. శ్రీతహశీల్దారు పరకాలగారిచే ఉదయం గం. 10 లకు వస్త్రోత్పత్తిశాఖ ప్రారంభోత్సవము గావించబడెను. ముందు శ్రీ కె. కేశవరెడ్డి ఎం-ఎల్-ఏ పరకాలగారు త్రివర్ణ పతాకమును ఎగురవేసిరి. మరియు శ్రీ పి. ధర్మారెడ్డి తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు పరకాలగారు సహకార ధ్వజారోహణము చేసిరి- ఆ పతాకముల యొక్క చరిత్రను క్లుప్తముగా శ్రీ వారలు తమ ఉపన్యాసములో వివరించిరి. తదనంతరము శ్రీ బాసని కైలాసము శాయంపేట గ్రామ పంచాయతీబోర్డు సర్‌పంచ్ గారి అధ్యక్షతలో సమావేశము జరిగెను-

ఈ వస్త్రోత్పత్తిశాఖ ప్రారంభోత్సవమునకు ప్రభుత్వాధికారులు శ్రీ బి-డి-ఓ పరకాలగారు నాయబు తహశీల్దారుగారు పరకాల బ్లాకు సహకార ఇన్స్‌పెక్టర్ మరియు తదితర అధికారులే కాకుండా వ్యాపార ప్రాదేశిక కేంద్ర పక్షమున శ్రీ జి. దశరథము చెక్నికల్ అసిస్టెంటువరంగల్ గారు పాల్గొని తమ తమ అమూల్య సందేశములనిచ్చి సంఘాభివృద్ధికి తగు సూచనలిచ్చిరి-

"శ్రీ బి. కైలాసం గారు తమ అధ్యక్షపీఠమునుండి పారిశ్రామికులకు వుండబడు కష్టసుఖములమ గూర్చి వాటి నివారణకొరకయి ఐక్యతతో సహకార సంఘాలను పటిష్ఠముచేయుటకయి ప్రతియొక్కరు కృషిచేయవలయునని, తమతమ వ్యక్తిగత కక్షలతో తమకుకలుగు పురోభివృద్ధికి సహాయపడుచున్న సంఘాలను విచ్ఛిన్నం చేయకుండా దినదినాభివృద్ధిగా వర్ధిల్లునట్లు అందరు పాటుపడగలరని తమ ఉపన్యాసములో ఉచ్ఛాటించిరి."

పురప్రముఖులు సహకార అభిమానులు ఇతరగ్రామాల సభ్య పారిశ్రామికులు దాదాపు 200 మందిపాల్గొని జయప్రదము చేసినందులకు శ్రీ అధ్యక్షులవారి ధన్యవాదములతో సమావేశము ముగింపబడెను

షికాగో ప్రదర్శనం

ముఖ్యాకర్షణలుగా ఉన్న భారత సింహళ శాలలు

షికాగో, జులై 10

షికాగోలో జరుగుతున్న అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనంలో భారతీయ చేతివస్తువుల కళాకారులు తయారుచేసిన వేలాది నమూనాలు పెట్టటానికి 7,000 అడుగుల వైశాల్యంగల శాలను భారతదేశంఏర్పాటు చేసింది. ఈ ప్రదర్శనలో భారతదేశం, సింహళం ప్రధాన ఆకర్షణలుగా ఉన్నవి గత వారాంతంలో ప్రారంభమైన ఈ షికాగో ప్రదర్శనం 16 రోజులపాటు జరుగుతుంది భారతదేశపు శాలలో ప్రఖ్యాత భారతీయ నటుడు [సినిమా, నాటకాలు] భాస్కర్ బృందం వినోద ప్రదర్శనలుకూడా ఏర్పాటు చేశారు. వీరు "భారతీయ నృత్యాలు" ప్రదర్శిస్తున్నారు. సింహళంనుంచి కూడా విట్టావాలా గుణేయ నాయకత్వాన నాట్య బృందం ఒకటి వచ్చింది.

300 విదేశ సంస్థలు తయారు చేసిన 20,000 రకాల వస్తువులను 500 ప్రదర్శన శాలల్లో చూపుతున్నారు. ఇవిగాక 27 దేశాలు ప్రభుత్వాలు అందంగా తమతమ పెవిలియన్లు ఏర్పాటు చేసినవి. భారతదేశపు శాలలో అన్ని రకాల వస్త్రాలు, జరీ అంచులవి, బుట్టలు, నందా తివాచీలు, దంతపు వస్తువులు, ఇత్తడి, రాగిపాత్రలు; పాలరాతి వస్తువులు, కొయ్యబొమ్మలు, మట్టి బొమ్మలు ఉన్నవి.

"ప్రపంచ వాణిజ్యంద్వారా లోక శాంతి" అన్న ఇతి వృత్తంతో ఈ ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది

శ్రీ భాస్కర్ బృందం ఇచ్చే భారతీయ నృత్యప్రదర్శనాలు ఈప్రదర్శనపు "ఇంటర్నేషనల్ థియేటర్"లో ఒకభాగంగా ఉంటవి. మొదట ముష్టియుద్ధంలో శిక్షణ పొందినవాడైనందున ఆయన చాల శక్తిమంతంగా నృత్యం చేయగల్గుకున్నారని ప్రదర్శనాధికారులు ప్రశంసిస్తున్నారు. శ్రీ భాస్కర్ ప్రధాని నెహ్రూసత్కారం పొందిన కళాకారుడు.

మంథెనతాలూకా పంచాయత్ ఎన్నికలు

అందరూ కాంగ్రెసువారే ఎన్నిక

మంథెన, జులై 10

మంథెన తాలూకాలో నూతనంగా 41 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుపబడినవి. కాంగ్రెసు పార్టీ తప్ప మరి యే ఇతర పార్టీకూడా ఎన్నికలలో పాల్గొనలేదు. మొత్తంఅన్ని గ్రామ పంచాయతి సర్‌పంచ్‌లుగా కాంగ్రెసువారు దాని సానుభూతిపరులుపోటి లేకుండా ఎన్నుకోబడినారు.

సూర్యాపేట తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

[స్వ-వి] గోరంట, జులై 10

తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఇటీవల శ్రీ టి.వి. సీతారాంరావు గారి అధ్యక్షతన జరిగింది, తాలూకాకుచెందిన మండలాల అధ్యక్షులు ముఖ్యకార్యకర్తలు ఈ సమావేశములో పాల్గొన్నారు.

సమావేశంలో ముఖ్యంగా గ్రామ పంచాయతీ ఎన్నికల విజయవంతాన్ని గూర్చి సమీక్షిస్తూ తాలూకాకాంగ్రెసు భావికర్తవ్యాన్ని గూర్చి తీవ్రంగా చర్చలుసాగి ఆర్గనైజేషన్‌లోని లోపములు పూరించాలనే నిర్ణయాలుగావించబడినవి,

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో కాంగ్రెసేతర కమ్యూనిస్టు మరియు ఇతర పెత్తందారి ప్రతిపక్షశక్తుల ప్రజాస్వామ్య విరుద్ధ వ్యతిరేక చర్యలను అరికట్టే అవుభవాల్ని గూడ సమీక్షించడమేగాక తదనుబంధంగా ఈనాటివరకుగ్రామీణవ్యవస్థలోఅక్కడక్కడ తలెత్తుతున్న విషమ సమస్యల పరిష్కారసాధనకు అనువైన కార్యక్రమాన్ని రూపొందించుకొనుట గూర్చి అభిప్రాయాల్ని వెలిబుచ్చుటంజరిగింది,

తాలూకాలో సేవాదళ నిర్మాణ కార్యక్రమాన్ని గూర్చి ఒక నిర్దిష్ట ప్రణాళిక ఏర్పరచుకోవాలని తద్వారా సేవాదళ నిర్మాణ కార్యక్రమాన్ని గ్రామగ్రామాన సాగించాలనితాలూకా కాంగ్రెసుఅభిప్రాయపడింది.

తాలూకా కాంగ్రెసును అనుక్షణం పీడిస్తున్న ఆర్థిక దుస్థితినితొలగించుటకు మండలాలు సత్వర కార్యాచరణను పూనుకొననిచో తాలూకాకాంగ్రెసు వ్యవస్థకే భంగం వాటిల్లవచ్చునని అందుకు మండల కాంగ్రెసులు తమ తమ ప్రాంతాలలో కాంగ్రెసు నిధిని సేకరించుటకు కోరటం జరిగింది.

గ్రామపంచాయతీ ఎన్నికల విజయవంతానికి అనేక విధాల తోడ్పడిన పెద్దలకు మిత్రులకు కాంగ్రెసు కార్యకర్తలకు, కాంగ్రెసు సానుభూతిపరులకు కృతజ్ఞతలు తెల్పుకోడం జరిగింది.

ఈనాటి సమావేశ చర్చలలో శ్రీయుతులు టి.వి. సీతారాంరావు [తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు], బి. మట్టారెడ్డి [కార్యదర్శి], డాక్టరు శర్మ, రౌతు రాజేశ్వరరావు, రాం కృష్ణారెడ్డి, ఏ. వెంకటరెడ్డి, యస్. వెంకటరెడ్డి, జి. వెంకట నర్సయ్య, శ్యాంసుందరరెడ్డి, ఏ. రాంనర్సయ్య, సోమన్న, పాండు మొదలగువారలు పాల్గొన్నారు.

నేరాలు-శిక్షలు

కన్నపుదొంగ అరెస్టు

గడ్డాలు మీసాలు పెంచుకొని పవిత్ర జీవితాన్ని గడుపుతున్నట్లు ఎంత నటించినా దొంగ దొంగే. ఒకనాడుకాకున్నా మరోనాడైనా దొంగ పట్టుబడకపోడు. గులామ్ ఖాదర్ ఖాన్ అను నాతని పన్నెండు దొంగతనపు కేసుల సందర్భంగా నగర పోలీసులు పట్టుకొన్నారు. ఈతని వయస్సు 27 సంవత్సరాలు. బాల్యంనుండే దొంగతనాలు అలవాటు. ఈతన్ని కొన్ని కేసుల్లో పోలీసులు పట్టుకొని జైలుకు పంపించారు. జైలునుండి తిరిగి వచ్చిన తర్వాత గడ్డాలు మీసాలు పెంచుకొని రోజుకు ఒక అరడజను సార్లయినా మసీదుకు వెళ్ళి ప్రార్థనలు జరుపుతూ ఉండేవాడు. పోలీసులు ఈతనిపై ఒక కన్ను వేసి ఉంచగా ఎవ్వుడూ వారికి ఏదో కష్టించి పనిచేస్తూ జీవిత వృత్తి కొనసాగిస్తున్నట్టు కాన్పించేవాడు ఈతను దూద్‌బావిలివద్ద ఒక కిరాణా దుకాణాన్ని పెట్టుకున్నాడు. నగలు గౌరవ ప్రదమైన జీవితాన్ని నటిస్తూ రాత్రిళ్ళు దొంగతనాలకు ఎగబాకేవాడు. రాత్రిళ్ళు సుల్తాన్ బజారు యాఖత్‌పురా సైఫాబాద్‌లలో తన చోరవృత్తి నికొనసాగించేవాడు. దొంగిలించిన వస్తువును అమ్మజూపుతుండగా ఈతను పోలీసులకు దొరికిపోయాడు. ఒకదేశముఖ్ ఇంట వజ్రాలు పొదిగిన రుద్రుల అపహరించాడు. ఈతనివద్ద దొంగతనం చేయబడిన నగలువస్త్రాలు మొత్తం రు. 84 వందల విలువగలవి దొరికినవి.

జూదవ్యాపారుల అరెస్టు

గౌలిగూడాలో మొన్నసాయంత్రం అమెరికన్ నట్టా జూద వ్యాపారము చేసే నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేయబడిన వారిపేర్లు అంజయ్య, హనీఫ్, రాములు, శివాజి. వీరివద్ద నట్టా కాగితాలు రు 5 నగదు పట్టుబడినవి.

భారత పారిశ్రామిక విప్లవంలో యు. ఎస్. భాగస్వామ్యం

విల్లీ జీప్‌ల సంస్థ ఉపాధ్యక్షుని అభిభాషణ

న్యూయార్క్, జులై 10

"పారిశ్రామిక విప్లవపథానభాగన దేశం పురోగమిస్తున్నది" అని ఒక విల్లీస్-ఓవర్‌లాండ్ ఎక్స్‌పోర్టుకార్పొరేషన్ అధికారి అన్నాడు.

ఈ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జె.సి. డెలాప్లెయిస్ నేషనల్ ఇండస్ట్రియల్ కాన్ఫరెన్సు బోర్డు48వ వార్షిక సమావేశంలో తన కంపెనీ అంతర్జాతీయభాగస్వామ్యాన్ని వర్ణిస్తూ పై విధంగాఅన్నాడు.

ఆయన ఇంకా ఇట్లా అన్నాడు:

నా కంపెనీలో 'భాగస్వామి' అనే మాట-ఈమాట పరస్పర సహాయానికి మారుపేరు-కొత్త దేశంలో ప్రారంభించటానికి కీలకమైనట్టిది, మాకు, ఆధునిక పారిశ్రామిక అన్వేషణ అనేది విదేశాలలో భాగస్తుల్ని ఆకర్షించటం వంటిదే, ఇంకాఇది మాకు మానవ సంబంధాలలో, మానవ గౌరవంలో ఒక గొప్ప సవాలు.

"నేను తరచుగా ఆసియా పోతూ ఉంటాను. అప్పుడప్పుడు బొంబాయిలో జీపులు తయారుచేసే కర్మాగారాన్ని సందర్శిస్తుంటాను. భారతదేశం పారిశ్రామిక పథాన పురోగమిస్తున్నది. అభివృద్ధి మార్గంలో ఈ కర్మాగారం ఒక ముఖ్యమైన మైలురాయి- మా బొంబాయి సంస్థ అమెరికాకు ఎంతో ఇండియాకూ అంతే. పరస్పర సహాయము అనే కొత్తరకపు భాగస్వామ్యానికి పలు ఉదాహరణలలో ఇదొకటి

ఈకంపెనీపై భారతీయులే యాజమాన్యం వహిస్తున్నారు. ఇందులో ఉన్నవారిలో భారతీయులే అధికం. ఇండియాలో తయారైన ఉక్కుతోనే ఈ కర్మాగారంలో బండ్లు తయారౌతున్నవి. బొంబాయిలో తయారైన అనేక జీపుకారులు, తమ సమాజాభ్యుదయ ప్రణాళికద్వారా ఇండియాకు కొత్త అవధులు తెరుస్తున్నవి.

"గతదశాబ్దాలో మేము ఇండియా, అర్జెంటీనావంటి దేశాలతో అనేక భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకున్నాము- బ్రెజిల్, జపాన్, ఆస్ట్రేలియా, టర్కీ, ఇంకా అనేక దేశాలలో కర్మాగారాలున్నవి- మొత్తం మీద ఏడు ఖండాలలో ఎనిమిది ఉత్పత్తి కేంద్రాలు, ఆరు ఖండాలలో పదకొండు అసెంబ్లీ ప్లాంటులు పని చేసున్నవి.

"ఈదేశాలలో ఇటువంటి భాగస్వామ్యంద్వారా స్థానికంగా అనేక మందికి ఉద్యోగాలు పనులుఅభించినవి. పారిశ్రామిక యుగానికి సౌఖ్యజీవనాన్ని ప్రతిబింబించే మంచి ఉత్పత్తి ఈ భాగస్వామ్యంవల్ల జరిగింది. స్వాతంత్ర్యానికి, మానవ గౌరవానికి ఎలాంటి భంగంకలుగకుండానే ఈ సౌఖ్యం ఒనగూడింది. అంటే- ఈవిషయంలో కమ్యూనిస్టువిధానానికి, మనవిధానానికి తేడాఉన్నది. రష్యాలో పారిశ్రామికఅభివృద్ధి జరిగింది. చైనాలోనూ జరిగింది- అయితే అదిస్వాతంత్ర్యాన్ని పణంగాపెట్టుకొని జరిగింది.

"విదేశీయోగదారులలోవిప్లవంవచ్చి ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికీకరణం మాతన రాజ్యాలలో జరగడానికి దారితీసింది- ప్రజలకు ప్రపంచ వస్తువుల అవసరం జాస్తిఅయింది-

"స్వాతంత్ర్యం ఒక వరం. అదిప్రతి ఒక్కరి అమూల్యసంపద. తత్కారణంగా విల్లీస్ సంస్థ, తదితర అమెరికన్ సంస్థలు అంతర్జాతీయ భాగస్వామ్య రంగంలో విస్తరిల్లుతున్నవి. పాతుకొంటున్నవి.

"ఈదేశపు నైపుణ్య సంపదను ఇతరదేశాలవారితోజతపరుస్తున్నాం- అది నిజంగా చాలమంచిది-"

మేకలదొంగ పట్టుబడి

చిలకలగూడ ప్రాంతంలో మేకల దొంగతనంచేసే బి.చిటారి అనునాతను పోలీసులచేజిక్కాడు. ఈతనుమహ్మద్ గూడలో ఒక మేకను అపహరించుకొని పోతుండగా పట్టుకొనబడి మేజిస్ట్రేటుముందు హాజరు పరచబడినాడు.

సెంట్రల్ రైల్వే

వేలం అమ్మకం ప్రకటన

భారతరైల్వేచట్టం 9 (890) లోని 55, 56 సెక్షన్‌ల ననుసరించి అదనంగాను నమోదు కాకుండాను ఉన్న గాజు సామగ్రి, ఇతర ఇనుప సామగ్రి, తదితర వస్తువులు సికింద్రాబాద్ గుడ్స్‌షెడ్ వద్ద 1959 ఆగస్టు 2 వ తేదీ ఆదివారం నాడు బహిరంగవేలంద్వారా అమ్మబడును.

వెల్లింపు షరతులు: వెంటనే నగదు ఇవ్వాలి. సరైన మొత్తమే చెల్లించాలి. పెద్ద విలువగల నోట్లు అంగీకరింపబడవు.

వేలానికి ఉంచబడిన వస్తువుల సరైన వర్ణన, నాణ్యత, సంఖ్యల నుగురించి రైల్వే పరిపాలనా విభాగం వారికేమీ బాధ్యత ఉండదు-

వేలానికి ఉంచిన ఏ వస్తువులనుగాని వారు ఉపసంహరించుకొనే హక్కుకూడా ఉంది

వేలానికి ఉంచబడిన వస్తువుల వివరాలు తెలిపే పైల్లస్టయిల్డ్ పత్రాలు యీ దిగువ స్థలాల్లో దొరుకుతాయి:

1. క్లర్క్- ఇన్‌ఛార్జి, యు.జి. పి. ఓ, సికింద్రాబాద్ - కింద
2. గుడ్స్ ఇన్‌స్పెక్టర్, సికింద్రాబాద్.
3. ఛీఫ్ గుడ్స్ క్లర్క్, హైదరాబాద్.
4. క్లర్క్—ఇన్‌ఛార్జి హైద్రాబాద్, సి. ఐ. వి, మదీనా బిల్డింగ్స్, హైద్రాబాద్.
5. ఛీఫ్ గుడ్స్ క్లర్క్, కాచిగూడా.

క్లెయిమ్స్ సూపరింటెండెంట్

సెంట్రల్ రైల్వే, మెట్టుగూడా, సికింద్రాబాద్-17 చిరునామా నుండికూడా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చును-

వేలం వేయబడే వస్తువులు 1959 ఆగస్టు 1 ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్నం 1 గంటవరకు తిరిగి 2 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు పరిశీలనకు ఉంచబడుతాయి-

క్లెయిమ్స్ సూపరింటెండెంటు

సికింద్రాబాద్,

9 జులై 1959.

ప్రకటన

వల్లకాటి సత్తయ్య వల్లకాటి జాల్‌పెట్టి మొకాం కవాడిగూడ హైదరాబాద్ గారికి ఇందుమూలమున తెలియజేయునదేమనగా వల్లకాటి సత్తయ్య నన్ను వివాహము చేసుకొన్న నాలుగైదు మాసములకే నన్ను విడచి వెళ్ళినదిమొదలు తిరిగి వస్తాడుగదాఅన్న ఆశతోమా అమ్మగారి ఇంట మూడు సంవత్సములు కాలము గడిపితిని కాని మీపత్తాకూడ తెల్పకుండయుంటిరి. కావున నేను ఇన్నినాళ్లు కాలము గడిపినా